RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

ఛైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 291 పేజీలు - 08 శనివారం 13 సెప్టెంబర్ 2025

## జిహెచ్ఎంసి, హైడ్రాకు హైకోర్టు నోటీసులు

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్12:** ఓ స్థల వివాదంలో జిహెచ్ఎంసి, హైడ్రాకు హైకోర్టు శుక్రవారం నోటీసులు జారీ చేసింది. జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ సమీపంలో సుమారు రూ. 100 కోట్ల విలువ చేసే రెండు వేల గజాల స్థలాన్ని ఇటీవల కాలంలో హైడ్రా స్వాధీనం చేసుకుంది. ఈ క్రమంలో సదరు స్థలం తనదేనంటూ సత్యనారాయణ అనే వ్యక్తి హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌ను హైకోర్టు ధర్మాసనం విచారించింది. జిహెచ్ఎంసి, హైడ్రా తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ ఆ స్థలం జిహెచ్ంఎసి, హైడ్రాకు చెందినదని కోర్టుకు తెలిపారు. వాదన విన్న ధర్మాసనం హైడ్రాకు, జిహెచ్ఎంసికి నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను ఈ నెల 19వ తేదీకి వాయిదా వేసింది.




# ఉపరాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ ప్రమాణ స్వీకారం

- ప్రమాణం చేయించిన రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము
- హాజరైన ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు, ప్రముఖులు
- ఇటీవలి ఎన్నికల్లో జస్టిస్ సుదర్శన్ రెడ్డిపై గెలుపు
- మహారాష్ట్ర గవర్నర్ పదవికి నిన్ననే రాజీనామా
- ఆర్ఎస్ఎస్ నేపథ్యం నుంచి కీలక పదవికి ఎంపిక





**తొలి అక్షరం/ఢిల్లీ,సెప్టెంబర్12:**
భారతదేశ 15వ ఉపరాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ ఈ రోజు బాధ్యతలు చేపట్టారు. ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో అత్యంత వైభవంగా జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆయన చేత పదవీ ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, జేపీ నడ్డా సహా పలువురు మంత్రులు, ఎన్డీయే భాగస్వామ్య పక్షాల నేతలు హాజరయ్యారు.

మిగతాది 2లో...



## దక్షిణ భారత కుంభమేళాగా గోదావరి పుష్కరాలు

- గోదావరి పుష్కరాలకు శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు
- తీరప్రాంత ఆలయాల అభివృద్ధికి తక్షణ చర్యలు
- పుష్కరాలపై సమీక్షించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్12:** గోదావరి పుష్కరాలను దక్షిణ భారత కుంభమేళాగా ఘనంగా నిర్వహించేందుకు ముందస్తు ఏర్పాట్లు- చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గోదావరి పుష్కరాలకు శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు- చేయాలన్నారు. అందుకు అవసరమైన ముందస్తు ప్రణాళికలు తయారు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అలాగే, రాష్ట్రంలో గోదావరి తీరం వెంట ఉన్న ప్రధాన ఆలయాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. దీంతో పాటు- పుష్కరాల ఏర్పాట్లు-, రాబోయే భక్తుల రద్దీని అంచనా వేసుకొని మౌలిక వసతులు కల్పించాలన్నారు. మిగతాది 2లో...

## యాకుతుపురా ఘటనపై బాధ్యులపై చర్యలు

- మ్యాన్ హెూల్‌లో పడిపోయిన
- చిన్నారి ఘటనపై హైడ్రా కమిషనర్
- పూర్తి కావస్తున్న బతుకమ్మ కుంట పనులు
- ఈసారి అక్కడే బతుకమ్మ ఉత్సవాలకు ప్లాన్
- హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టీకరణ
- మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీమ్ ఇన్‌ఛార్జి
- బాధ్యుడన్న రంగనాథ్

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్12:** బతుకమ్మ కుంట పనులు పూర్తి కావొస్తున్నాయని, త్వరలో సీఎం ఆధ్వర్యంలో బతుకమ్మ కుంట ప్రారంభిస్తాం అని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నార . ఈసారి బతుకమ్మ పండుగ అక్కడే నిర్వహించేలా ప్లాన్ చేస్తున్నాం అని కమిషనర్ తెలిపారు.సున్నం చెరువులో పనులు ఆపమని కోర్టు నుంచి ఎలాంటి ఆర్డర్ రాలేదన్నారు. ఇకపోతే యాకుత్‌పురాలో ఐదేళ్ల బాలిక పాఠశాలకు వెళ్తూ ప్రమాదవశాత్తూ మ్యాన్ హోల్‌లో పడిపోయిన ఘటనపై హైడ్రా స్పందించింది. అయితే ఘటనపై వెంటనే గమనించిన బాలిక నాయనమ్మ, స్థానికులు సురక్షితంగా కాపాడారు. హైడ్రా సిబ్బంది నిర్లక్ష్యం వల్లే ప్రమాదం మిగతాది 2లో...



## ఉపరితల ఆవర్తనంతో బంగాళాఖాతంలో అల్పపీడనం


- తెలంగాణలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలకు అవకాశం
- మానేరు వాగులో చిక్కుకు పోయిన ట్రాక్టర్లు
- హైదరాబాద్ మూసీకి వరదపోటు



**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్12:** ఉపరితల ఆవర్తనం ప్రభావంతో బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. దీని ప్రభావంతో తెలంగాణలోని పలు జిల్లాల్లో రానున్న రెండురోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని వెల్లడించింది. మిగతాది 2లో...

## కాంగ్రెస్ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ సభ వాయిదా

- ఈ నెల 15న బీసీ డిక్లేరేషన్ సభ
- నిర్వహించాలని నిర్ణయించిన కాంగ్రెస్
- జిల్లాల్లో వర్షాలు ఉండటంతో సభ వాయిదా



2లో.

# సర్కారా? సర్కసా?

### యాకుత్‌పురా మ్యాన్‌హెూల్ ఘటనపై కేటీఆర్ ఆగ్రహం

- ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయ
- లోపం వల్లే ప్రమాదాలు అని ఆరోపణ
- జీహెచ్‌ఎంసీ, హైడ్రా, జలమండలి
- ఒకరిపై ఒకరు నెపం
- నెట్టుకుంటున్నాయని వెల్లడి

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్12:** కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. హైదరాబాద్‌లోని యాకుత్‌పురాలో తెరిచి ఉంచిన మ్యాన్‌హెూల్‌లో చిన్నారి పడిపోయిన ఘటనను ప్రస్తావిస్తూ, ఇది ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు. మిగతాది 2లో...





2లో.

## ఆపరేషన్ సిందూర్‌పై 'ఏఐ' వీడియోలతో పాకిస్థాన్ దుష్ప్రచారం

- సామాజిక మాధ్యమాల ద్వారా దుష్ప్రచారం
- భారత్‌కు నష్టం జరిగినట్లుగా ఏఐ వీడియోలు
- ఆర్మీ చీఫ్‌లు, సైనికాధికారులు మాట్లాడినట్లుగా
- నకిలీ ఏఐ వీడియోలు

## బొగ్గు గని రెగ్యులర్ కార్మికులకు కోటి రూపాయల అదనపు బీమా

### కోల్ ఇండియా ఉద్యోగులకు కేంద్రం శుభవార్త.. కిషన్ రెడ్డి కీలక ప్రకటన

### కాంట్రాక్ట్ కార్మికులకు రూ. 40 లక్షల వరకు బీమా సౌకర్యం

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్12:** బొగ్గు గనుల్లో పనిచేసే కార్మికుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. కోల్ ఇండియాలో పని చేస్తున్న రెగ్యులర్, కాంట్రాక్ట్ ఉద్యోగులకు భారీ ప్రయోజనాలు కల్పిస్తూ కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి శుక్రవారం కీలక ప్రకటన చేశారు. మిగతాది 2లో...



## బీఆర్ఎస్‌లోనే ఉన్నాం

### తాము పార్టీ మారలేదన్న ఎమ్మెల్యేలు...

### మీ స్పందన తెలియజేయండంటూ బీఆర్ఎస్ కు స్పీకర్ లేఖ

### ఫిరాయింపు ఎమ్మెల్యేల వ్యవహారంలో కీలక మలుపు

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్12:** తెలంగాణలో ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల వ్యవహారం మరో ఆసక్తికరమైన మలుపు తిరిగింది. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న 10 మంది ఎమ్మెల్యేలు ఇచ్చిన వివరణపై స్పందన తెలియజే యాలని స్పీకర్ బీఆర్ఎస్ పార్టీని కోరారు. మిగతాది 2లో...



# ఉపరాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ ప్రమాణ స్వీకారం

(మొదటి పేజి తరువాయి)

మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, మాజీ ఉపరాష్ట్రపతులు జగదీప్ ధన్‌ఖడ్, వెంకయ్యానాయుడు కూడా ఈ వేడుకలో పాల్గొన్నారు. అలాగే ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. రాజీనామా చేసిన తర్వాత ధన్‌ఖడ్ బహిరంగంగా కనపడడం ఇదే తొలిసారి.ఇటీవల జరిగిన ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థిగా బరిలోకి దిగిన రాధాకృష్ణన్, విపక్షాల ఉమ్మడి అభ్యర్థి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డిపై 152 ఓట్ల తేడాతో విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ ఎన్నికల్లో రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు రాగా, సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు పోలయ్యాయి. ఈ నేపథ్యంలోనే ఆయన గురువారం మహారాష్ట్ర గవర్నర్ పదవికి రాజీనామా చేశారు. ప్రస్తుతం ఆ రాష్ట్ర గవర్నర్‌గా గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవవ్రత్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు.

చిన్న వయసులోనే ఆర్ఎస్ఎస్ భావజాలానికి ఆకర్షితులైన రాధాకృష్ణన్, తన 16వ ఏటనే



రాజకీయాల్లోకి ప్రవేశించారు. తమిళనాడు బీజేపీలో కార్యదర్శిగా, అధ్యక్షుడిగా కీలక బాధ్యతలు నిర్వర్తించారు. 1998, 1999 లోక్‌సభ ఎన్నికల్లో కోయంబత్తూర్ నుంచి రెండుసార్లు ఎంపీగా గెలుపొందారు. తన అనుచరులు ఆయన్ను 'తమిళనాడు మోదీ' అని పిలుచుకుంటారు. మహారాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టడానికి ముందు ఆయన జార?ండ్ గవర్నర్‌గా, తెలంగాణ ఇన్‌చార్జి గవర్నర్‌గా, పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గానూ సేవలు అందించారు.





# బొగ్గు గని రెగ్యులర్ కార్మికులకు కోటి రూపాయల అదనపు బీమా

(మొదటి పేజి తరువాయి)

ఇందులో భాగంగా రెగ్యులర్ ఉద్యోగులకు కోటి రూపాయల అదనపు బీమా కవరేజీతో పాటు, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మొదటిసారిగా కార్మికులు, అధికారులందరికీ ఒకేరకమైన డ్రెస్ కోడ్ ప్రవేశపెట్టనున్నట్లు ఆయన తెలిపారు.

రాంచీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పుట్టినరోజు, విశ్వకర్మ పూజను పురస్కరించుకుని ఈ సెప్టెంబర్ 17వ తేదీ నుంచి ఈ కొత్త పథకాలు అమల్లోకి వస్తాయని ఆయన స్పష్టం చేశారు. కొత్త నిబంధనల ప్రకారం, కోల్ ఇండియాలోని రెగ్యులర్ ఉద్యోగులకు కోటి రూపాయల అదనపు బీమా లభిస్తుందని, కాంట్రాక్ట్ కార్మికులకు రూ. 40 లక్షల వరకు బీమా వర్తిస్తుందని వివరించారు. దీంతో పాటు, రెగ్యులర్ ఉద్యోగులకు ఇచ్చే ఎక్స్‌గ్రేషియా మొత్తాన్ని రూ. 15 లక్షల నుంచి రూ. 25 లక్షలకు పెంచుతున్నట్లు ప్రకటించారు.

ఉద్యోగులకు గౌరవప్రదమైన గుర్తింపు ఇవ్వాలనే లక్ష్యంతో దేశంలోని అన్ని బొగ్గు గనుల్లో ఒకేరకమైన డ్రెస్ కోడ్ తీసుకువస్తున్నామని కిషన్ రెడ్డి అన్నారు. ఈ యూనిఫామ్‌లను కోల్ ఇండియా సంస్థే అందిస్తుందని, ఇది అధికారులకు కూడా వర్తిస్తుందని ఆయన పేర్కొన్నారు.మోదీ ప్రభుత్వ హయాంలో బొగ్గు రంగం గణనీయమైన అభివృద్ధి సాధించిందని మంత్రి తెలిపారు. దేశంలో బొగ్గు ఉత్పత్తి మొదటిసారిగా ఒక బిలియన్ టన్నులు దాటిందని, దిగుమతులు తగ్గించుకోవడం ద్వారా గత ఆర్థిక సంవత్సరంలో రూ. 60,000 కోట్ల విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేశామని చెప్పారు. ప్రభుత్వం కేవలం బొగ్గుపైనే కాకుండా, కీలక ఖనిజాల అన్వేషణపై కూడా దృష్టి సారించిందని, ఇందుకోసం రూ. 32,000 కోట్లతో 'నేషనల్ క్రిటికల్ మినరల్స్ మిషన్' ప్రారంభించినట్లు ఆయన గుర్తుచేశారు. దేశంలో 74 శాతం విద్యుత్ థర్మల్ పవర్ నుంచే ఉత్పత్తి అవుతున్నందున, ఇంధన భద్రతకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని ఆయన స్పష్టం చేశారు.

# దక్షిణ భారత కుంభమేళాగా గోదావరి పుష్కరాలు

(మొదటి పేజి తరువాయి)

గోదావరి పుష్కరాల ఏర్పాట్లు-, ముందస్తు సన్నద్ధతపై శుక్రవారం కమాండ్ కంట్రోల్ సెంటర్లో సీఎం రేవంత్ రెడ్డి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎంతో పాటు- మంత్రి కొండా సురేఖ, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రి, ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి శ్రీనివాసరాజు, ధార్మిక సలహాదారు గోవింద హరి తదితరులు పాల్గొన్నారు. గోదావరి పుష్కరాల నేపథ్యంలో బాసర నుంచి భద్రాచలం వరకు టెంపుల్ సెంట్రిక్ ఘాట్స్ నిర్మించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రధాన ఆలయాల వద్ద శాశ్వత ఘాట్స్ నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఒకే సారి రెండు లక్షల మంది స్నానాలు చేసేందుకు వీలుగా ఘాట్లు ఉండాలని సూచించారు. బాసర, కాళేశ్వరం, ధర్మపురి, భద్రాచలంతో పాటు గోదావరి పరిసర ఇతర ఆలయాల జాబితాను సిద్ధం చేయాలని ఆదేశించారు. జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారుల సమీపంలో ఉన్న గోదావరి పరీవాహక ఆలయాలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న ఘాట్స్‌ను విస్తరించడంతో పాటు- రోడ్లు, ఇతర సౌకర్యాలను శాశ్వత ప్రాతిపదికన పనులు చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. పుష్కర స్నానాలు ఆచరించేందుకు వచ్చే లక్షలాది భక్తులకు ఎలాంటి లోటు-పాట్లు- లేకుండా తగిన సదుపాయాలు కల్పించేందుకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు.అయితే, 2027లో జులై 23వ తేదీ నుంచి గోదావరి పుష్కరాలు ప్రారంభమవుతాయి. ఇప్పటి నుంచి దాదాపు 22 నెలల వ్యవధి ఉన్నందున శాశ్వతమైన మౌలిక వసతులు, అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మహారాష్ట్ర నుంచి తెలంగాణలో ప్రవేశించే గోదావరి నదికి రాష్ట్రంలో 560 కిలోమీటర్ల తీర ప్రాంతముంది. దాదాపు 74 చోట్ల పుష్కర ఘాట్లను ఏర్పాటు- చేయాల్సిన అవసరముంటుందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి తీరం వెంట ఉన్న ధర్మపురి, కాళేశ్వరంతో పాటు- అన్ని ప్రధాన ఆలయాలను మొదటగా అభివృద్ధి చేయాలన్నారు ముఖ్యమంత్రి రేవంత్. ఇక, ప్రధాన ఆలయాల దగ్గర భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటు-ంది, ఆలయ పరిసరాల్లోని పుష్కర ఘాట్ల అభివృద్ధికి మొదటి ప్రాధాన్యంగా ఎంచుకోవాలన్నారు. ఆలయ అభివృద్ధితో పాటు- అక్కడ శాశ్వత పుష్కర ఘాట్ల నిర్మాణం చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. అలాగే, రెండో ప్రాధాన్యంగా పుష్కర స్నానాలకు వీలుగా ఉండే గోదావరి తీర ప్రాంతాలను అభివృద్ధి చేయాలి.. ఒకే రోజు రెండు లక్షల మంది భక్తులు పుష్కర ఘాట్లకు తరలివచ్చినా ఇబ్బంది లేకుండా రోడ్లు, రహదారుల నిర్మాణంతో పాటు- వాహనాల పార్కింగ్, తాగు నీరుతో పాటు- భక్తులకు అవసరమైన వసతులన్నీ ఉండేలా ఎ÷-లాన్ చేసుకోవాలన్నారు.అలాగే, మహా కుంభమేళాతో పాటు- గతంలో వివిధ రాష్ట్రాల్లో పుష్కరాలు, ఆలయాల అభివృద్ధి, భక్తులకు అవసరమైన సౌకర్యాల రూపకల్పనలో అనుభవమున్న కన్సల్టెన్సీలను నియమించుకోవాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. బాసర, కాళేశ్వరం, ధర్మపురి, భద్రాచలంతో పాటు- గోదావరి తీరం వెంట ఉన్న అన్ని ఆలయాలన్నింటినీ సందర్శించి విడివిడిగా ప్రాజెక్టు రిపోర్టులు సిద్ధం చేయాలన్నారు. స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ఆలయాల అభివృద్ధికి డిజైన్లు రూపొందించాలన్నారు. ఇక, పుష్కరాల ఏర్పాట్లకు కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. స్వచ్ఛ భారత్, జల్ జీవన్ మిషన్ తో పాటు- అందుబాటులో ఉన్న కేంద్ర పథకాలన్నింటితో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. వాటికి అవసరమైన అనుమతులు తీసుకోవాలన్నారు. దక్షిణ భారత కుంభమేళాకు వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని కేంద్రం నుంచి స్పెషల్ ప్యాకేజీ కోరేందుకు వీలుగా ఈ పనుల జాబితాను సిద్ధం చేయాలని చెప్పారు. పుష్కరాల నిర్వహణకు ముందస్తు ఏర్పాట్లలో పర్యాటక శాఖ, నీటి పారుదల శాఖ, దేవాదాయ శాఖ సమన్వయంతో పని చేయాలని రేవంత్ రెడ్డి అన్నారు.

# సర్కారా? సర్కసా?

(మొదటి పేజి తరువాయి)

ప్రభుత్వాన్ని నడుపుతున్నారా? లేక సర్కస్ నడుపుతున్నారా? అని ఆయన ఘాటుగా ప్రశ్నించారు.యాకుత్‌పురాలో జరిగిన ఘటనలో అదృష్టవశాత్తూ పాప ప్రాణాలతో బయటపడిందని, లేదంటే ఆ కుటుంబానికి తీరని శోకం మిగిలేదని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగిన తర్వాత తప్పును సరిదిద్దుకోవాల్సిన ప్రభుత్వ శాఖలు, ఒకరిపై ఒకరు నిందలు వేసుకోవడం దారుణమని అన్నారు. జీహెచ్ఎంసీ వారు ఇది హైడ్రా తప్పంటే, వారు అది జలమండలి పొరపాటని చేతులు దులుపుకున్నారని తెలిపారు. అసలు తమకు సంబంధమే లేదని జలమండలి ప్రకటించిందని ఆయన పేర్కొన్నారు.

మున్సిపల్ శాఖలోని మూడు కీలక విభాగాల మధ్య సమన్వయం పూర్తిగా కొరవడిందని కేటీఆర్ ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి కేవలం కాసుల వేటపైనే దృష్టి పెట్టారని, పరిపాలనను గాలికొదిలేశారని విమర్శించారు. శాఖల మధ్య సమన్వయ లోపం వల్ల నగర ప్రజలు ప్రత్యక్ష నరకాన్ని చూస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు

# బీఆర్ఎస్‌లోనే ఉన్నాం

(మొదటి పేజి తరువాయి)

వారి వాదనలపై పార్టీ అభిప్రాయాన్ని మూడు రోజుల్లోగా తెలపాలని సూచిస్తూ లేఖ రాయడం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

వివరాల్లోకి వెళితే, కారు గుర్తుపై గెలిచిన 10 మంది ఎమ్మెల్యేలు అధికార కాంగ్రెస్ పార్టీకి దగ్గరైన సంగతి తెలిసిందే. వారిపై అనర్హత వేటు వేయాలని కోరుతూ బీఆర్ఎస్ పార్టీ స్పీకర్‌కు ఫిర్యాదు చేసింది. ఈ క్రమంలో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు స్పీకర్ గడ్డం ప్రసాద్ ఆ పది మంది ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేశారు. ఇటీవల స్పీకర్‌ను కలిసిన సదరు ఎమ్మెల్యేలు తమపై వచ్చిన ఆరోపణలపై లిఖితపూర్వకంగా వివరణ సమర్పించారు.

ఆ వివరణలో తాము బీఆర్ఎస్ పార్టీని వీడలేదని, ఇప్పటికీ అదే పార్టీలో కొనసాగుతున్నామని స్పష్టం చేశారు. కేవలం నియోజకవర్గ అభివృద్ధి పనుల గురించి చర్చించేందుకే ముఖ్యమంత్రిని కలిశామని తెలిపారు. తాము పార్టీ మారినట్లుగా తప్పుడు ప్రచారం చేసేందుకు తమ ఫొటోలను మార్ఫింగ్ చేశారని వారు తమ వివరణలో పేర్కొన్నారు.

ఎమ్మెల్యేల నుంచి ఈ అనూహ్యమైన వివరణ రావడంతో, స్పీకర్ కార్యాలయం తదుపరి చర్యలకు ఉపక్రమించింది. వారు చెప్పిన విషయాలపై బీఆర్ఎస్ పార్టీ అభిప్రాయం తీసుకోవాలని నిర్ణయించింది. ఈ మేరకు వారికి లేఖ రాస్తూ, ఎమ్మెల్యేల వివరణపై మీ స్పందన ఏమిటో మూడు రోజుల్లోగా తెలియజేయాలని కోరింది. దీంతో ఇప్పుడు బంతి బీఆర్ఎస్ కోర్టులోకి చేరింది. స్పీకర్ లేఖపై ఆ పార్టీ ఏ విధంగా స్పందించనుందనే దానిపై సర్వత్ర ఆసక్తి నెలకొంది.

## యాకుతుపురా ఘటనపై బాధ్యులపై చర్యలు

(మొదటి పేజి తరువాయి)

జరిగిందని పెద్ద ఎత్తున విమర్శలు రావడంతో ఘటనపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందించారు. యాకుత్‌పురా ఘటనపై రాజకీయపరంగా చేసే విమర్శలపై స్పందించను. భవిష్యత్‌లో మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకుంటాం అన్నారు. హైడ్రా వల్లే తప్పు జరిగిందని గుర్తించామని, ఘటనకు బాధ్యులైన సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. నగరంలో ఉన్న మ్యాన్‌హోల్స్‌పై ఆడిట్ చేస్తున్నాం. మూతలు సరిగాలేనివి గుర్తించి.. సంబంధిత ఏజెన్సీకి సెక్రటరీ ద్వారా రిఫర్ చేస్తాం. జీహెచ్ఎంసీ, వాటర్ బోర్డు, హైడ్రా మధ్య ఎలాంటి సమన్వయ లోపం లేదు. బ్లేమ్ గేమ్ కాకుండా సమన్వయంతో ముందుకెళ్లాల్సి ఉందన్నారు. మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీమ్ ఇన్‌ఛార్జి ఈ ఘటనకు బాధ్యుడు.. అతనిపై చర్యలు తీసుకుంటాం. ఆ చుట్టుపక్కల నాలుగైదు మ్యాన్ హోల్స్ ఉన్నాయి.. అందులో ఒకటి వాటర్ బోర్డు వాళ్లు క్లీన్ చేశారు. ఘటన జరిగిన మ్యాన్ హోల్ మాత్రం హైడ్రా సిబ్బంది క్లీన్ చేశారు. మంచి చేస్తేనే మా ఖాతాలో వేసుకోవడం కాదు.. తప్పు జరిగినప్పుడు కూడా అంగీకరిస్తున్నాం. ఇతర శాఖలతో చిన్న చిన్న సమస్యలు తప్ప పెద్ద ఇబ్బందులు లేవు. జీహెచ్ఎంసీ పెద్ద ఆర్గనైజేషన్.. మేము ఎవరిపై పెత్తనం చెలాయించట్లేదు. మా అందరికీ బాస్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఉన్నారు. మా శాంక్షన్ అయిన బడ్జెట్‌లో 3 నెలలది మాత్రమే రిలీజ్ అయింది. హైడ్రా పోలీస్ స్టేషన్‌లో త్వరలో కేసులు నమోదు చేస్తాం.

# కాంగ్రెస్ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ సభ వాయిదా

**తొలి అక్షరం/హైదరాబాద్,సెప్టెంబర్12:** కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన కామారెడ్డి బీసీ డిక్లరేషన్ సభ వాయిదా పడింది. ఈ నెల 15న కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ సభను నిర్వహించాలని తొలుత నిర్ణయించారు. అయితే, తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో రానున్న రెండు మూడు రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో సభను వాయిదా వేస్తున్నట్లు టీపీసీసీ ప్రకటించింది.ఈ సభను తిరిగి ఎప్పుడు నిర్వహిస్తామనే విషయాన్ని త్వరలో వెల్లడిస్తామని తెలిపింది. ఈ సభకు పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కూడా హాజరు కావాల్సి ఉంది. ఎన్నికలకు ముందు కామారెడ్డిలో కాంగ్రెస్ బీసీ డిక్లరేషన్‌ను ప్రకటించింది. అధికారంలోకి వచ్చాక కులగణన చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం ఆర్డినెన్స్ తీసుకురానున్నట్లు తెలిపింది.

# ఆపరేషన్ సిందూర్‌పై 'ఏఐ' వీడియోలతో పాకిస్థాన్ దుష్ప్రచారం

**సామాజిక మాధ్యమాల ద్వారా దుష్ప్రచారం**

**భారత్‌కు నష్టం జరిగినట్లుగా ఏఐ వీడియోలు**

**ఆర్మీ చీఫ్‌లు, సైనికాధికారులు మాట్లాడినట్లుగా నకిలీ ఏఐ వీడియోలు**




**తొలి అక్షరం/ఢిల్లీ,సెప్టెంబర్12:** 'ఆపరేషన్ సిందూర్' సమయంలో పాకిస్థాన్ పెద్ద ఎత్తున దుష్ప్రచారం ప్రారంభించి, నేటికీ దానిని కొనసాగిస్తూనే ఉంది. భారత్‌పై విషం చిమ్మడానికి పాకిస్థాన్ తన అనుకూల సామాజిక మాధ్యమాలు ఛానళ్లను ఉపయోగించుకుంటోంది. కృత్రిమ మేధస్సు (ఏఐ) ద్వారా సృష్టించిన నకిలీ వీడియోలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తోంది.భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత్‌కు నష్టం వాటిల్లినట్లుగా భారత ఆర్మీ చీఫ్‌లు, సైనికాధికారులు మాట్లాడినట్లుగా నకిలీ ఏఐ వీడియోలను సృష్టించి ప్రచారం చేస్తోంది.భారత్‌పై పాకిస్థాన్ చేస్తున్న ఈ దుష్ప్రచారంపై పీఐబీ ఫ్యాక్ట్ చెక్ విభాగం స్పందించింది. ఈ నకిలీ వీడియోలు సామాన్య ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా ఉన్నాయని, కాబట్టి ఎవరూ వీటిని షేర్ చేయవద్దని సూచించింది. అనుమానాస్పద కంటెంట్‌ను గుర్తిస్తే పీఐబీ ఫ్యాక్ట్ చెక్ విభాగం వాట్సాప్ నెంబర్ 8799711259కు లేదా మెయిల్ ద్వారా తెలియజేయాలని కోరింది.

# ఉపరితల ఆవర్తనంతో బంగాళాఖాతంలో అల్పపీడనం

(మొదటి పేజి తరువాయి)

ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షాలు కురిసే వీలుందని తెలిపింది. ఆదివారం వరకు మరికొన్ని జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు పడే అవకాశముందని వాతావరణ కేంద్రం పేర్కొంది. ఇవాళ ఆదిలాబాద్, కుమురం భీం ఆసిఫాబాద్, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట, ఖమ్మం జిల్లాల్లో అతిభారీ వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. ఈ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరిక జారీ చేసింది. శనివారం నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొంది. వర్షాల ప్రభావంతో గంటకు 30 నుంచి 40 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీచే వీలుందని తెలిపింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో వర్షాలు దంచి కొడుతున్నాయి. భారీ వర్షాలకు వాగులు ఉధృతంగా ప్రవహిస్తు న్నాయి. దీంతో మానేరు వాగుకు ఇంతకింతకూ పెరుగుతూ భయంకరంగా ప్రవహిస్తోంది. శుక్రవారం ఉదయం ఇసుక కోసం వెళ్లిన ట్రాక్టర్లు మానేరు వరదలో చిక్కుకున్నాయి. ఎనిమిది ట్రాక్టర్లు వరదల్లో చిక్కుకోవడంతో భయాందోళన పరిస్థితులు నెలకొన్నాయి. భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం గర్మిళ్లపల్లి- ఒడేడ్ గ్రామాల మధ్య గల మానేరు వాగులోకి ఇసుకకోసం వెళ్లిన 8 ట్రాక్టర్లు వరదలో చిక్కుకున్నాయి. మొదట అంతగా వరద లేకపోవడంతో ఇసుకను తవ్వుతూ ఉన్నారు. ఉన్నట్లుండి ఒక్కసారిగా నీటి ప్రవాహం పెరగటంతో ట్రాక్టర్లను అక్కడే వదిలేసి డ్రైవర్లు, కూలీలు వెంటనే బయటకు పరుగెత్తారు. ప్రవాహం పెరుగుతుండటంతో పరిస్థితి భయంకరంగా తయారైంది. వరద ఉధృతికి ట్రాక్టర్లు ఒరిగి పోయిన దృశ్యాలు ఆంతోళన కలిగిస్తున్నాయి. అయితే ఎలాంటి ప్రాణ నష్టం లేకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు పోలీసులు. వెంటనే అక్కడికి చేరుకుని సిబ్బందితో కలిసి సహాయక చర్యలు స్థానిక పోలీసులు చేపట్టారు. ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వరద పోటెత్తడంతో ఉస్మాన్ సాగర్ జలాశయం నిండుకుండలా మారింది. దీంతో జలమండలి అధికారులు గండిపేట జలాశయం ఆరు గేట్లను నాలుగు అడుగుల మేర పైకి ఎత్తి 2652 క్యూసెక్కుల వరద నీటిని దిగువనున్న మూసీలోకి విడుదల చేస్తున్నారు. మరోవైపు గేట్లు- ఎత్తడంతో మూసీలో వరద ఉధృతి మరింత పెరిగింది. నార్సింగి, మంచిరేవుల మధ్య ఉన్న కల్వర్టు పైనుంచి ఈ వరద నీరు ప్రవహించడంతో అధికారులు ఇరువైపులా రాకపోకలను నిలిపివేశారు. మూసీలో వరద ప్రవాహం అధికంగా ఉండటంతో మున్సిపల్, రెవెన్యూ, పోలీసు శాఖల అధికారులు లోతట్టు- ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసినట్లు తెలిపారు. కరీంనగర్ జిల్లా సైదాపూర్ పరిధిలో గురువారం రాత్రి భారీ వర్షం కురిసింది. న్యాళ చెరువు, ఆకునూరు ఊర చెరువు సహా పలు కుంటలు వరదనీటితో నిండిపోయాయి. దీంతో పలు గ్రామాల్లో పంటపొలాలు నీటమునిగాయి. సోమారంలో ఆదర్శ పాఠశాల పరిసరాలు జలమయమయ్యాయి. అక్కడి వసతి గృహం చుట్టూ మోకాలి లోతు నీరు చేరింది. దీంతో విద్యార్థులు ఇబ్బందులు పడ్డారు. మండలంలోని బొమ్మకల్ వద్ద కల్వర్టుపై వరద ఉధృతి అధికంగా ఉండడంతో రాకపోకలు నిలిచిపోయాయి. వెనుకేపల్లి తుమ్మలచెరువు మత్తడి పడుతుండడంతో అటు-వైపు రైతులు పంట పొలాలకు వెళ్లేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటు-న్నారు. మరో మూడు రోజుల పాటు- భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ వెల్లడించడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సైదాపూర్ తహశీల్దార్ శ్రీనివాస్, ఎస్సై తిరుపతి కోరారు. అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లొద్దన్నారు. రైతులు పంట పొలాలకు వెళ్లే విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గురువారం రాత్రి సైదాపూర్‌లో 102 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు- అధికారులు తెలిపారు. రంగారెడ్డి జిల్లాలో కురిసిన భారీ వర్షానికి వాగులు, కుంటలు పొంగి ప్రవహిస్తున్నాయి.

## మనమంతా ఒక్కటే..మనందరం రైతన్నల కొరకే..: జిల్లా ఎస్పీ రామ్ నాథ్ కేకన్





తొలి అక్షరం/నర్సింహులపేట,సెప్టెంబర్12: మనమంతా ఒక్కటే.. మనందరం రైతన్నల కొరకేనని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ రామ్ నాథ్ కేకన్ అన్నారు.శుక్రవారం మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద యూరియా కొరకు రైతులు బారులు తీరారు..ఈ క్రమంలో అక్కడ కాపలాగా విధులు నిర్వహించడానికి బందోబస్తుగా వచ్చిన ఓ పోలీస్ సిఐ ఒకరు హమాలీలపై దురుసుగా దుర్భాషలాడారు.దీంతో హమాలీ కార్మికులు నిరసన వ్యక్తం చేస్తూ ధర్నా నిర్వహించారు.విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ రామ్నాథ్ కేకన్ హుటాహుటిన వెంటనే వారి వద్దకు వచ్చి మనమంతా ఒక్కటేనని మనందరం పని చేసేది రైతన్నల కోరకేనని పొరపాట్లు ఉంటే సరిదిద్దు కుందామని కార్మిక సంఘం అధ్యక్షుడు మల్లయ్యతో చేయి కలిపి సమర్ధించుకున్నారు.ఈ సందర్భంగా హమాలీ కార్మికులు నిరసన విరమించి మళ్లీ పనిలోకి చేరారు

## బహుపేట కుమ్మర సంఘం ఎన్నిక ఏకగ్రీవం



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబర్ 12 :యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం బహుపేట(కుమ్మరిగూడెం) గ్రామంలో తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం ఆధ్వర్యంలో గ్రామ కమిటీ సమావేశం శుక్రవారం నాడు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథులుగా యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఓరుగంటి గోపాల్, ప్రధాన కార్యదర్శి దరిపల్లి ప్రవీణ్ కుమార్ హాజరై కార్యక్రమాన్ని నడిపించారు. ఈ సమావేశంలో బహుపేట గ్రామశాఖ నూతన కమిటీలో గ్రామశాఖ అధ్యక్షునిగా పారెల్లి సత్యనారాయణ,ప్రధాన కార్యదర్శిగా గంగాధరి సాగర్, కోశాధికారిగా పారెల్లి శ్రీనివాస్ లను ఏకగ్రీవంగా ఎన్నికవ్వడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఓరుగంటి గోపాల్ మాట్లాడుతూ కాలం మారినా మన విలువలు, మన ఐక్యత మాత్రం ఎప్పటికీ మారకూడదు. సంఘం బలపడాలంటే ఒక్కొక్కరం కాకుండా అందరం కలసి నడవాలి" అని అన్నారు. కొత్తగా ఎన్నికైన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పారెల్లి మల్లయ్య, సత్తయ్య, పేదులు, సిద్దులు, రాములు, కృష్ణ, శ్రీకాంత్, గణేష్, కృష్ణ, గ్రామ కుమ్మర కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సిపిఎం పార్టీ మాజీ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి ఆశయాలను సాధిస్తాం

● మొదటి వర్ధంతి సభలో సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి ఎన్ రాజు





తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 12: సిపిఎం పార్టీ షాద్ నగర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పార్టీ మాజీ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతిని షాద్ నగర్ పార్టీ కార్యాలయంలో పార్టీ డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీను నాయక్ అధ్యక్షతన మొదటి వర్ధంతి జరిగింది ఈ ఈ వర్ధంతిలో పార్టీ డివిజన్ కార్యదర్శి ఎన్.రాజు మాట్లాడుతూ సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రాహ్మణ కుటుంబంలో పుట్టి అట్టడుగు వర్గాల ప్రజల కోసం పనిచేసినటువంటి గొప్ప నాయకుడని అన్నారు. 1975లో ఇందిరా గాంధీ దేశంలో ఎమర్జెన్సీ విధించినప్పుడు సీతారాం ఏచూరి ఢిల్లీ జవహర్లాల్ యూనివర్సిటీ ఎస్ఎఫ్ఐ ప్రెసిడెంట్ గా ఉన్నప్పుడు ఇందిరా గాంధీ జవహర్లాల్ యూనివర్సిటీ కి చైర్మన్గా ఉన్నది ఆమె పదవికి రాజీనామా చేయాలని 5000 మంది విద్యార్థులతో ఆమె ఇంటిని ముట్టడి చేసి ఆమె పదవికి రాజీనామా చేపిచ్చినటువంటి మహా నాయకుడు సీతారాం ఏచూరి అని కొనియాడారు ప్రస్తుతము దేశంలో జరుగుతున్నటువంటి పరిణామాలు బిజెపి ఆర్ఎస్ఎస్ హిందుత్వ ఎజెండాను ముందుకు తీసుకుపోవడానికి ఎంతకైనా తెగిస్తా ఉన్నారు ఈ దేశంలో ఉన్నటువంటి ముస్లింలు క్రిస్టియన్లు దళితులు వీళ్లను టార్గెట్గా పెట్టుకుని దేశంలో బీరు పైన విపరీతంగా దాడులు చేస్తా ఉన్నారు వీటిని ప్రతి ఒక్కరు ఖండించాలని అన్నారు జీఎస్టీ రేట్లు తగ్గించడం అంటే బీహార్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతా ఉన్నాయి కాబట్టి జీఎస్టీ రేట్లు తగ్గించినారు ఈ దేశ ప్రజల పైన ప్రేమ ఉండి కాదు అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని తుంగలో తొక్కేసి మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని ఆర్ఎస్ఎస్ బిజెపి వాళ్లు గట్టి ప్రయత్నం చేస్తా ఉన్నారు వీటికి వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించాలని అన్నారు తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడంలో విఫలమైందని అన్నారు వీటిని అమలు చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు . వడ్ల చంద్రమౌళి. ఈశ్వర్ నాయక్. పద్మా రెడ్డి. కావలి రాజు. మీది పేట రాజశేఖర్. ఆవుల వెంకటేష్. వెంకటరమణ. మహమ్మద్ బాబు.గంగారం. కే వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు పట్టణంలో నీట మునిగిన పలు ప్రాంతాలు సందర్శించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య





తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 12:యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని రంగనాయకుల ఆలయం, బ్రహ్మంగారి ఆలయం, 11, 12 వ వార్డులో సమీపంలో ఉన్న బైరామ్ కుంట తెగిపోవటం ఇల్లు నీట మునిగిపోవటంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఆ నీట మునిగిన ప్రాంతాలను సందర్శించారు.పలు ఇళ్లల్లో ఉన్న ప్రజలను మందలించి వారి పరిస్థితులను తెలుసుకున్నారు. అధికారులు అందరినీ అప్రమంతం చేసి ప్రజలకు ఎలాంటి నష్టం కలగకుండా చూడాలని అవసరమైతే వారిని వేరే ఎత్తైన ప్రదేశాలకు తరలించాలని ఆదేశాలు ఇచ్చారు.యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావుకు ఫోన్ చేసి వీరికి రెండు మూడు రోజులపాటు కావలసిన ఆహార పదార్థాలను అందజేయాలని తెలిపారు.కొన్ని ప్రాంతాలలో నీళ్లు సులువుగా వెళ్లేందుకు జెసిబి సహాయంతో కాలువను తీయించారు.ఆలేరు పట్టణంలో ఇలాంటి సంఘటన జరగడం చాలా బాధాకరమన్నారు.

## సర్వాయి పాపన్న మోకుదెబ్బ గౌడ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన బైరి విశ్వనాథం గౌడ్‌కి సన్మానం



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 12:యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామానికి చెందిన బైరి విశ్వనాథం గౌడ్ ను సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఏన్నికైనందున గౌడ సంఘం నాయకులు నెమలి రాజయ్య,సర్వాయి పాపన్న మోకు దెబ్బ ఆలేరు మండల అధ్యక్షులు పోతుగంటి సంపత్, ఆలేరు మండల ప్రధాన కార్యదర్శి దూడల సాగర్,బహుజన నాయకులు సందెన శంకర్ ఘనంగా సన్మానించారు.తర్వాత బైరి విశ్వనాథం గౌడ్ మాట్లాడుతూ నాకు ఈ పదవిని అప్పగించిన వ్యవస్థాపకులు జక్కె వీరస్వామి గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా విశ్వనాథం గౌడ్ మాట్లాడుతూ వైన్స్ టెండర్ లో 25% గౌడ సంఘాలకు ఇవ్వాలని ఆయనే ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గీతా కార్మికులందరికీ సేఫ్టీ మొకులు అందించాలని, పెండింగ్ లో ఉన్న ఎక్సిగేషియా చెల్లించాలని, కాంగ్రెస్ మేనిఫెస్టోలో పది లక్షలు ఇస్తామన్న ఎక్స్ గ్రేషియా అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## నర్సప్ప గూడలో కొత్త రేషన్ కార్డుల లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ

● నందిగామ మండల అధ్యక్షులు జంగా నరసింహ



తొలి అక్షరం/నందిగామ, సెప్టెంబర్ 12: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన రేషన్ కార్డుల లబ్ధిదారులకు మాజీ సర్పంచ్ కావాలి కృష్ణ ఆధ్వర్యంలో గురువారం నాడు నర్సప్పగూడ గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జంగా నరసింహ హాజరై 51 మంది లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 10 ఏళ్ల కాలంలో టీఆర్ఎస్ పార్టీ ప్రజలకు చేసింది ఏమీ లేదని అలాగే రేషన్ కార్డులు ఇవ్వలేదని, మళ్లీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన అందరికీ రేషన్ కార్డులు మంజూరు చేసి చూపించిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కావాలి కృష్ణ, మాజీ ఉప సర్పంచ్ నిరటి రవీందర్ గ్రామ అధ్యక్షులు జగ్గ శేఖర్ నిరటి శివ కుమార్ , నీరటి రవి, నరేందర్ అశోక్, చందన్, యాదయ్య, మల్లేష్, బాలరాజ్, రవి కావాలి లింగం హిళలు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనం నడుపుతున్న వారికీ సాధారణ శిక్షతో పాటు ఫైన్ విధింపు

తొలి అక్షరం/ములుగు, సెప్టెంబర్ 12: ములుగు పోలీస్ స్టేషన్ పరిధిలో వాహన తనిఖీల్లో భాగంగా మద్యం సేవించి వాహనం నడుపుతున్న 91 మందిని ములుగు jfcm మేజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా వారిలో 85 మందికి 1,68,000/- రూపాయల జరిమానా మరియు 6 గురు వ్యక్తులకు రెండు రోజుల సాధారణ జైలు శిక్షతో పాటు 12000/- రూపాయల జరిమానా విధించడం జరిగిం ది. కావున మద్యం సేవించి ఎవరు వాహనాలు నడపరాదని, రోడ్డు ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదల నివారణకు పాటుపడాలని, అలాగే ప్రతి రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుంది ఎస్పై ములుగు వెంకటేశ్వరావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు తెలిపినారు.



## అనారోగ్యంతో వ్యక్తి దుర్మరణం



పెద్దవంగర సెప్టెంబర్ 12( తొలి అక్షరం): మండలం లోని కన్వాయి గూడెం గ్రామం కి చెందిన తాండల కళ్యాణి వయస్సు 30 భర్త షతీష్ వయస్సు 32 సంవత్సరాలు వారి పిర్యాదు మేరకు గత కొన్ని సంవత్సరాలనుండి తీవ్ర అనారోగ్యం తో రెండు కాన్పు ఆపరేషన్ అయి బాధపడుతున్నది ఈ మధ్యకాల ములో వారం రోజుల నుండి జ్వరం తో బాధపడుతూ గ్రామం లొ ఉన్న ఫస్ట్ ఎయిడ్ సెంటర్ని సంప్రదించగా వారు దగ్గరలో ఉన్న పెద్ద హాస్పిటల్ వెళ్లాలని తెలుపగా వెంటనే తన భర్త అయినా షతీష్ ప్రెవేట్ హాస్పిటల్ లొ చేరిపించారు అక్కడ డాక్టర్ చూసి వైరల్ పీవర్ మరియు గుండె సరిగ్గా పనిచేయక మరణించిన విషయం తన భర్త శతీష్ తో తెలియచేసారు నా భార్య మరణం పైన ఎవ్వరిపైన ఎటువంటి అనుమానం లేదని స్థానిక పోలీస్ స్టేషన్ లొ దరఖాస్తు ఇవ్వడమైనది అన్నారు ఈయొక్క దరఖాస్తు మేరకు కేసు నమోదు చేయడం జరిగింది ఎస్ ఐ క్రాంతి కిరణ్ పత్రిక ప్రకటనలో తెలియపరిచినారు

## మృతదేహానికి నివాళులు అర్పించిన కల్లూరి రామచంద్రారెడ్డి



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 12:యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ కొండ్రు సాయికుమార్ తండ్రి మరణించడంతో వారి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులు అలర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి మరియు మాజీ ఎంపీపీ చిమ్మల సుధీర్ రెడ్డి, మండల నాయకులుపాల్గొన్నారు.

## త్రిబుల్ ఆర్ అలాట్ మెంట్ మార్చాలని ఆఖిలపక్షం



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 12: యాదాద్రి త్రిబుల్ ఆర్ భూ నిర్వాసితులకు న్యాయం చేయాలని కోరుతూ, నిబంధనలకు అనుగుణంగా త్రిబుల్ ఆర్ భూములు ఓఆర్ఆర్ నుండి 40కిలోమీటర్లు అవ తల అలైన్మెంట్ మార్చాలని రైతులు చేస్తున్న ధర్నాలో భాగంగా చౌటుప్పల్ ఆర్డీఓ కార్యాలయంలో చేస్తున్న అఖిలపక్షం ఆధ్వర్య ంలో నిరసన కార్యక్రమంలో పాల్గొన్న మునుగోడు మాజీ ఎమ్మె ల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆఖిలపక్షం నాయకులు పాల్గొన్నారు.

## అంగడి బజార్ రోడ్డు విస్తరణకు మార్కింగ్



తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 12: యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని అంగడి బజార్ పాత బస్టాండ్ పాయింట్ నుంచి చిన్న స్కూల్ వరకు సీసీ రోడ్డు కోసం మున్సిపల్ కమిషనర్ సతీష్ కుమార్ పర్యవేక్షణలో మార్కింగ్ వేస్తున్న సిబ్బంది. ప్రస్తుతం ఉన్న 12 ఫీట్ల సీసీ రోడ్డు మధ్య నుంచి కుడి, ఎడమ వైపున 12 ఫీట్లతో మొత్తం 24 ఫీట్ల రోడ్డు వేయనున్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అమృత్ స్కీంలో మంచి నీటి పైప్ లైన్ తో పాటు సీసీ రోడ్డు, డ్రైనేజి ఏకకాలంలో నిర్మించనున్నారు.

## పల్లె దవాఖాన డాక్టర్ సస్పెండ్




తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 12:యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆత్మకూరు(ఎం)మండలం కూరెళ్ల గ్రామంలో పల్లె దవాఖానను యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఎం హనుమంత రావు ఆకస్మిక తనిఖీ చేశారు.విధుల్లో లేని ఎంఎల్ఎచ్ పి డాక్టర్ అశోక్ ను సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్.కలెక్టర్ ఆకస్మిక తనిఖీలో భాగంగా విధులలో లేకపోవడం , రోజు సరిగా విధులకు రాకపోవడంతో వెంటనే సస్పెండ్ చేయాలని డిఎంఎచ్ఓ ని ఆదేశించిన జిల్లా కలెక్టర్.

## ప్రజల ప్రాణాల మీదికి తెస్తున్న ఇందిరమ్మ ఇళ్లు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 12:**యాదాద్రిలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయిందని భార్య నగలు తాకట్టు పెట్టి పిల్లర్ల వరకు నిర్మాణం పూర్తి చేసిన లబ్ధిదారుడు పీట్ల రాజు. బిల్లు మంజూరు చేయమని అడగగా, నీకు ఇల్లు రాదని తేల్చి చెప్పిన అధికారులు. దీంతో తల గోడకేసి బాదుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ బాధితుడు. అప్పు చేసి ఇంటి నిర్మాణం చేశానని ఇప్పుడు తనకు ఆత్మహత్యే దిక్కని వాపోతున్న బాధిత లబ్ధిదారుడు పీట్ల రాజు భార్య సుశీల దంపతులు.

## భారీ వర్షాలకు నష్టపోయిన వారిని పరామర్శించి సమస్యలు అడిగి తెలుసుకున్న అదనపు కలెక్టర్ భాస్కర్ రావు




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 12:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీలో గురువారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు నష్టం పోయిన వారిని పరామర్శించి, సమస్యలు అడిగి తెలుసుకుంటున్న అదనపు కలెక్టర్ భాస్కర రావు. వారికి స్థానిక సమస్యలను మాజీ ఆర్టీఏ మెంబర్ పంతం కృష్ణ వివరించడం జరిగింది.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఐకెపి సిబ్బంది భరోసా ఇవ్వాలి



**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 12:** రామన్నపేట మండల పరిషత్ కార్యాలయం నందు ఉపాధి హామీ పథకం సిబ్బందికి ఐకేపీ సిబ్బందికి ఎంపీడీఓ ఏ రాములు సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఎంపీడీఓ మండలం లో మంజూరు ఐన ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులు ఎవరికైనా ఇండ్లు నిర్మించుకొనుట ఆర్థిక ఇబ్బంది ఉంటే మహిళలకు ఐకేపీ ద్వారా ఆర్థిక సహాయం చేయాలని ఇంకుడు గుంటలు ప్రతి ఇంటికి నిర్మించే విదంగా గ్రామాలలో అందరికి మోటివేషన్ చేయాలని ఆదేశించారు. ఇట్టి సమావేశంలో ఏపీవో వెంకన్న, ఏపీఎం జానీ, టెక్నికల్ అసిస్టెంట్స్, సీసీలు పాల్గొన్నారు.

## బస్సుల కోసం ప్రయాణికుల ఎదురుచూపు



**తొలి అక్షరం/ములుగు, సెప్టెంబర్ 12 :** హన్మకొండ బస్టాండ్లో ములుగు టు ఏటూరునాగారం వెళ్లే బస్సుల కోసం ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.సాయంత్రం 6 గంటల తర్వాత కేవలం రెండు బస్సులు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. దాదాపు 100 కిలోమీటర్ల ఈ మార్గంలో అనేక గ్రామాలు ఉండటంతో ప్రయాణికులు అదనపు బస్సులు నడపాలని ఆర్టీసీని కోరుతున్నారు.

## కొత్త కలెక్టర్‌కు స్వాగతం పలికిన ఆర్డీఓ

**తొలి అక్షరం/కర్నూలు పత్తికొండ సెప్టెంబర్ 12:-**కర్నూలు జిల్లా నూతన కలెక్టర్గా బదిలీపై వచ్చిన డాక్టర్ ఏ.సిరి ని పత్తికొండ ఆర్డిఓ భరత్ నాయక్ గౌరవంగా స్వాగతం పలికారు. శుక్రవారం ఓర్వకల్లు ఎయిర్పోర్టులో దిగిన ఆమెకు పత్తికొండ ఆర్డిఓ భరత్ నాయక్ పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు.పత్తికొండ ఆర్డిఓ గా పరిచయం చేసుకున్నారు.



# గీత కార్మికుల పెన్షన్ 4000 రూపాయలకు పెంచి ఇవ్వాలి

**● కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బోలగాని జయరాములు**





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 12:**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాకముందు తన ఎన్నికల మేనిఫెస్టోలో కల్లు గీత కార్మికుల పెన్షన్ 2000 నుండి 4000 రూపాయలకు పెంచి అందిస్తామని చెప్పడం జరిగిందని ఇప్పటికీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలకు దగ్గరగా వచ్చిన 4000 రూపాయల పెన్షన్ గీత కార్మికులకు ఇవ్వడం లేదని తక్షణమే ప్రభుత్వం గీత కార్మికుల పెన్షన్ 4000 రూపాయలు ఇవ్వాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బోలగాని జయ రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం రోజున తుర్కపల్లి పట్టణంలోని రంగా శంకరయ్య గౌడ్ ఫంక్షన్ హాల్లో కల్లు గీత కార్మిక సంఘం పదవ మండల మహాసభ మారగోని శ్రీరామమూర్తి అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన జయరాములు మాట్లాడుతూ చేతి వృత్తులలోనే అత్యంత ప్రమాదకరమైన వృత్తి కల్లుగీత వృత్తి అని యిట్టి వృత్తిని కల్లు గీత కార్మికులు గత్యంతరం లేని పరిస్థితులలో వృత్తిలో కొనసాగుతున్నారని ఇట్టి వృత్తిపై ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న నిర్లక్ష్యం చేస్తున్నాయని వృత్తిని ఆధునికరించడంలో కానీ వృత్తి సంక్షేమానికి బడ్జెట్లో అధిక నిధులు కేటాయించడంలో గాని తగిన శ్రద్ధ చూపెట్టడం లేదని అందుకే గీత కార్మికులు సంఘటితంగా గతంలో అనేక ఉద్యమాలు చేసి కొన్ని హక్కులను సాధించుకొన్న చరిత్ర గీత కార్మికులకు ఉందని ఉన్న హక్కులను కాపాడుకుంటూ భవిష్యత్తు హక్కుల కోసం పోరాటాల వారసత్వము వున్న కల్లు గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చేలా మన కార్యాచరణ ఉండాలని దానికోసం మండలంలో నూతనంగా ఎన్నుకోబడుతున్న కమిటీ పని చేయాలని కోరారు.ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అన్నిటిని అమలు చేయాలని కోరారు. ఈమహాసభలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మండల గౌరవ అధ్యక్షులు కొక్కొండ లింగయ్య,మండల అధ్యక్షుడు మారగోని శ్రీరామమూర్తి,మండల ప్రధాన కార్యదర్శి ఎరుకల వెంకటేష్, మండల ఆఫీస్ బేరర్లు కూరేళ్ల రాజాలు,బబ్బురి శోభ,లింగంపల్లి విజయ్,బాగామల్ల వెంకటేష్, పాముల రాజు,పనగట్ల రాజనర్సయ్య,గడ్డమీద నిఖిల్, కుండం నాగరాజు,లింగంపల్లి ప్రసాద్,ఉట్కూరు సంతోష్, అల్వాల నరసింహులు,పూజారి నరేందర్,పంజాల పాండు,కర్రే ఉపేందర్,కోశాధికారి రామగుని వెంకటేష్, సోషల్ మీడియా కన్వీనర్లుగా కొండం బాలరాజు, వనగట్ల లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు ముంపు ప్రాంతాలను పరిశీలించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్ గౌడ్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 12:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీలో గురువారం రోజు రాత్రి కురిసిన అకాల వర్షం వలన మునిగిన పట్టణంలోని ముంపు ప్రాంతాలను సందర్శించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్ గౌడ్. బాధితులను పరామర్శించడం జరిగింది.అదేవిధంగా ముంపుకు కారణమైనటువంటి నాళాలను కబ్జాలు చేస్తున్న పట్టించుకోని అధికారులను ప్రజా ప్రతినిధులను ప్రశ్నించడం జరిగింది. ఆర్ అండ్ బి ఇరిగేషన్ శాఖ మరియు మున్సిపల్ అధికారులకు శాశ్వత పరిష్కారం చేయాలనీ బిజెపి పార్టీ డిమాండ్ చేయడం జరిగింది. లేని యెడల ముంపు ప్రాంత ప్రజల తోటి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించడం జరిగింది.


# రియా పెయింట్స్ ప్రారంభోత్సవం

**● పాల్గొన్న మైనార్టీ జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు ఇంతియాజ్**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 12:**యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో స్థానిక జగదేపూర్ చౌరస్తా వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన రియా పెయింట్స్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న యాదాద్రి భువనగిరి జిల్లా మైనార్టీ జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ ఇంతియాజ్.ఈ సందర్భంగా ప్రారంభోత్సవంలో యజమానులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు నూతన షాపును ఆదరించాలని అదేవిధంగా నాణ్యమైన పెయింట్సుని అందించి ప్రజల మన్ననలు పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో షాపు యజమానులు విశాల్ కుమార్ పాండే,మహ్మద్ భాయ్,రమేష్ నాయక్,రియా పాండే,శారద పాండే, శానూర్ ,ఇస్తియాక్ , అశోక్, శ్రీనివాస్, వసీం, తదితరులు పాల్గొన్నారు.

## దంతాలపల్లి మండలానికి నూతన జీపిఓలు



GOVERNMENT OF TELANGANA
OFFICE OF THE COLLECTOR & DISTRICT MAGISTRATE :: MAHABUBABAD DISTRICT.

Land line : 08719-240400.
Mail Id: collector-mbd@telangana.gov.in
Website: Mahabubabad.telangana.gov.in

PROCEEDINGS OF THE COLLECTOR & DISTRICT MAGISTRATE, MAHABUBABAD
PRESENT: SRI ADWAIT KUMAR SINGH, I.A.S.

Procgs.No.REV/A2/10/0005/2025-ASEC - 2 Dated: 10.09.2025

Sub: Village Administration – Revenue Department - Mahabubabad District - Introduction of Grama Palana Officers – Selection and Appointment of eligible Ex-VROs / VRAs as Grama Palana Officers pursuant to Screening Test/Examination – Issuance of Appointment Orders – Counselling Conducted on 09.09.2025 – Posting Orders Issued.

Read: 1. G.O.Ms.No.41, Fin.(HRM.I) Department, dated 22.03.2025
2. G.O.Rt.No.129, Rev.(Ser.II) Department, dated 29.03.2025
3. This Office Procgs.No.REV/A2/10/0005/2025-ASEC, Dt.05.09.25.
4. Option forms submitted by the individuals.
5. Counselling Conducted on 09.09.2025.
--:o0o:--

ORDER:

Consequent to the appointment orders issued to the Grama Palana Officers vide reference 3rd read above and options exercised by the individuals vide reference 4th read above, and in view of the counselling conducted with the GPOs allotted to Mahabubabad District at IDOC Mahabubabad on 09.09.2025 the following Grama Palana Officers are hereby posted in the Revenue Clusters/Villages at Column No.6 against the individual as shown below:

| Sl. No | Name of the Grama Palana Officer (Sri/Smt.) | Rank Secured | Phase of the Exam | Name of the Allotted Mandal | Name of the Revenue Cluster Head Quarter Village | Name of the Other Revenue Villages attached to Cluster |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |
| 1 | MAHMMAD YAKHUBPASHA | 256 | 1st | Danthalapally | Danthalapally | Danthalapally<br>Bodlada |
| 2 | KATAM SHIRISHA | 404 | 1st | Danthalapally | Gunnepally | Gunnepally<br>Ramavaram<br>Agapeta |
| 3 | JALAGAM SATHISH | 427 | 1st | Danthalapally | Datla | Datla |
| 4 | ADELLI SHRAVANKUMAR | 466 | 1st | Danthalapally | Reponi | Reponi |
| 5 | KAMMAPATI SATHISH | 798 | 1st | Danthalapally | Peddamupparam | Peddamupparam<br>Kalvapally |
| 6 | BANOTHU LAKHMAN | 997 | 1st | Danthalapally | Kummarikuntla | Kummarikuntla |
| 7 | GUNTUKA NAVEENKUMAR | 2820 | 1st | Danthalapally | Vemulapally | Vemulapally |

The above individuals are hereby directed to report before the Tahsildars concerned immediately, where they were allotted.

The concerned Tahsildars are hereby directed to admit the individuals and intimate the date and time of Joining of the individuals to this office.

Any slackness in obeying the orders will be viewed seriously and action will be taken as per CCA rules.

SD/- ADWAIT KUMAR SINGH,
COLLECTOR & DISTRICT MAGISTRATE,
MAHABUBABAD

//By Order//

Administrative Officer

To
The Individuals.
Copy to the Tahsildars concerned for necessary action.
Copy to the Revenue Divisional Officer, Mahabubabad/Thorrur for information.
Copy to (Reliving Officer) for information.
Copy to the DTO / STO concerned.
Copy to CC to Collector/ Addl. Collector (LB) / Addl. Collector (Rev), Mahabubabad for information.
Copy submitted to the CCLA, Telangana for favour of kind information.

**తొలి అక్షరం/దంతాలపల్లి సెప్టెంబర్ 12:** మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలానికి నూతన జీపిఓ లు( గ్రామ పాలన ఆఫీసర్స్) లను కేటాయిస్తూ కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ నియమించారు. మండల కేంద్రంలో గల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సునీల్ కుమార్ రెడ్డి సమక్షంలో వారు విధులలో చేరారు.మహ్మద్ యాకుబ్ పాషా( దంతాలపల్లి, బొడ్లడా ) కాటం శిరీష (గున్నేపెల్లి, రామవరం, ఆగపేట )జలగం సతీష్ (దాట్ల )అడెల్లి శ్రవణ్ కుమార్ (రేపోని )కమ్మపాటి సతీష్ (పెద్దాముప్పారం, కల్వపల్లి )బానోతు లక్ష్మణ్ (కుమ్మరికుంట్ల )గుంటుక నవీన్ కుమార్ (వేములపల్లి )

## సీతారాంఏచూరి ఆశయాలను సాధిద్దాం సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 12:**అమెరికన్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడుదామని, ట్రంప్ కు దేశ ప్రధాని మోడీ దాసోహం కావొద్దని,ట్రంప్ బెదిరింపులకు లొంగొద్దని సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షం అన్నారు. శుక్రవారం రోజున ఆత్మకూరు(ఎం)మండలంలో సిపిఎం ఆధ్వర్యంలో సీతారాం ఏచూరి ప్రధమ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వేముల బిక్షం మాట్లాడుతూ సీతారాం ఏచూరి విద్యార్థి దశ నుండే వామపక్ష రాజకీయాలకు ఆకర్షితులై ఎస్ఎఫ్ఐలో చేరి ఢిల్లీలోని జవహర్ లాల్ నెహ్రూ యూనివర్సిటీలో యూనివర్సిటీ అధ్యక్షుడిగా, ఎస్ఎఫ్ఐ అఖిలభారత అధ్యక్షులుగా, సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడిగా, పొలిట్ బ్యూరో సభ్యులుగా, అఖిల భారత ప్రధాన కార్యదర్శిగా అంచలంచెలుగా బాధ్యతలు నిర్వహించిన మార్క్సిస్టు మేధావి అని కొనియాడారు. సామ్రాజ్యవాదం విషయంలో, మతోన్మాదం విషయంలో మార్క్సిస్టు సిద్ధాంతాన్ని మన దేశానికి అనువయింప చేస్తూ దిశ, దశను నిర్దేశించారని అన్నారు. వారి ఆశయ సాధన కోసం పార్టీ శ్రేణులు పునరంకితమై పని చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అమెరికన్ అధ్యక్షులు ట్రంప్ కు మోకరిల్లిపోతున్నదని,అమెరికాకు జూనియర్ భాగస్వామిగా భారతదేశాన్ని మార్చాడని అన్నారు. అమెరికా ఆర్థిక సంక్షోభం నుండి బయటపడడానికి మన దేశం మీద రోజుకో పద్ధతిన టారిఫ్ లు విధిస్తూ తన పెత్తనాన్ని చెలాయిస్తున్నదని అన్నారు. రష్యా–ఉక్రెయిన్,పాలస్తీనా–ఇజ్రాయిల్, ఇరాన్–ఇజ్రాయిల్, ఇండియా–పాకిస్తాన్ దేశాల మధ్యన యుద్ధాలు చేపిస్తూ, ఆయుధాల వ్యాపారాన్ని చేస్తూ ప్రపంచ శాంతికి విఘాతాన్ని కలిగిస్తున్నదని అన్నారు.భారత ప్రభుత్వం ఇటీవల అమెరికాతో చేసుకున్న వ్యవసాయ, పాడి ఉత్పత్తుల దిగుమతుల వాణిజ్య ఒప్పందాన్ని వెంటనే రద్దు చేసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు రచ్చ గోవర్ధన్,చెరుకు మల్లేశం,పొనగాని బాల నరసింహ,ఏపూరి మహేష, ఎం వీరయ్య,ప్రతిను,బ్రిటన,ఎం సత్తమ్మ,ఆర్ సుజాత,వెంకటరెడ్డి, సత్తిరెడ్డి,మల్లేశం,బుగ్గ రాములు, నాయని పుష్ప,తదితరులు పాల్గొన్నారు.

## నీటిలో మునిగిన ఇండ్ల కుటుంబాలకు బోజన సౌకర్యం కల్పించిన మల్లెల ఫౌండేషన్ చైర్మన్ మల్లెల శ్రీకాంత్





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 12:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీలో గురువారం రోజు కురిసిన అకాల వర్షానికి ఆలేరు మున్సిపల్ 11వ వార్డు 12వ వార్డులో నీట మునిగిన ఇళ్లను పరిశీలించి వారి కుటుంబాలకు వండుకోలేని పరిస్థితి ఉన్నందున వారికి తక్షణమే మల్లెల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ చైర్మన్ 12వ వార్డు కాంగ్రెస్ పార్టీ కంటేస్టెడ్ కౌన్సిలర్ మల్లెల శ్రీకాంత్ బోజన సౌకర్యం కల్పించడం జరిగింది. వారికి కాలని వాసులు,వరద బాధిత కుటుంబాలు ప్రత్యేక ధన్యవాదములు తెలియ జేయడం జరిగింది.

## రఘునాథపురంకి బస్సు రావడంతో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి ధన్యవాదాలు తెలిపిన విద్యార్థులు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబరు 12:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు రఘునాథపురంకు వచ్చే ఆర్టీసీ బస్సు10 రోజుల నుండి రాక ఇబ్బంది పడుతున్న విద్యార్థుల గురించి తెలుసుకున్న ఎమ్మెల్యే ఆర్టీసీ డిఎంకు ఫోన్ చేసి బస్సును పునరుద్ధరించాలి అని కోరడం జరిగింది.అందుకుగాను శుక్రవారం రోజున ఆర్టీసీ బస్సు రఘునాథపురం గ్రామానికి రావడంతో విద్యార్థులు చాలా సంతోషం వ్యక్తం చేశారు.దీనికి సహకరించిన ఆలేరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎంఏ ఎజాస్, 7వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాసుల భాస్కర్,బర్ల శ్రీనివాస్,తదితర నాయకులు. బస్సు సౌకర్యం కలిపించిన విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి ధన్యవాదాలు తెలిపిన విద్యార్థులు.

# మాదిగల కృతజ్ఞత సభకు యావత్ మాదిగ జాతి తరలిరావాలి

**తొలి అక్షరం/కాజీపేట సెప్టెంబర్ 12:** ఎస్సీ వర్గీకరణ రాష్ట్రాలే చేసుకోవచ్చు అనే సుప్రీంకోర్టు ఆదేశాల అనంతరం 30 సంవత్సరాల మాదిగల ఆశ ఆకాంక్ష నెరవేరుస్తూ ఎస్సి వర్గీకరణ చట్టం చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తూ హైదరాబాద్ రవీంద్ర భారతి లో ఈనెల 22వ తేదీన జరిగే మాదిగల కృతజ్ఞతా సభకు యావత్ మాదిగ జాతి తరలి రావాలని శుక్రవారం కాజీపేట మండలంలోని మీడియా సమావేశంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ, రాజకీయ పోరాట సమితి తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షులు చిట్టుపాక ప్రభాకర్ మాదిగ, ఒక ప్రకటనలో తెలియజేశారు. అనంతరం మాదిగల కృతజ్ఞతా సభ కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాదిగ రాజకీయ పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బొక్కల వెంకటస్వామి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జేరిపోతుల విల్సన్,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నరసింహారావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలువేరు ఆశీర్వాదం,రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఎడ్ల సమ్మయ్య, వరంగల్ జిల్లా ఇన్చార్జ్ ఎడ్ల ఉపేందర్, వరంగల్ జిల్లా అధ్యక్షులు దాసరపు, హనుమకొండ జిల్లా అధ్యక్షులు గాదేమైపాల్, కమలాపురం మండల అధ్యక్షులు కుమ్మరి నాగేశ్వరరావు, తొర్రూర్ మండల అధ్యక్షులు సంకినేని సుధాకర్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు



# అమాలి సమస్యలు పరిష్కరించాలి

● మండల నాయకులు గుని గంటిమోహన్



**తొలి అక్షరం/నరసింహులపేట సెప్టెంబర్ 12:** సిఐటియు అమాలి యూనియన్ నరసింహుల పేట మండల కమిటీ సమావేశం లోఅమాలి సమస్యలను పరిష్కరించాలని మండల నాయకులు గునిగంటి మోహన్ అన్నారు శుక్రవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.అందరికీ ఐడికార్డ్స్ ఇవ్వాలని అందరికీ సంక్షేమ పథకాలు వర్తించేటట్టుగా ఉండాలని అమాలీలకు యాక్సిడెంట్లు జరుగుతే 10 లక్షల ఇవ్వాలని 60 సంవత్సరాలు దాటిన అమాలికి పెన్షన్ సౌకర్యం కల్పించాలని బీమా సౌకర్యం ఇవ్వాలని పని ప్రదేశంలో వసతులు సమకూర్చాలని అమాలీలకు అడ్డా ఏర్పాటు చేయాలని 16 తారీకు మండలంలో జరిగే ఎటువంటి సమావేశంలో జిల్లా నాయకులు కుమ్మరి కుంట నాగన్న సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు జిల్లా కార్యదర్శి గుంట ఉపేందర్ పాల్గొని మండల మహాసభ నిర్వహిస్తారు జిల్లా మహాసభ 23వ తారీకు జరిగేటువంటి అమాలి యూనియన్ మహాసభలు జయప్రదం కోసం అమాలీలు ఎదుర్కొంటున్నటు వంటి సమస్యల పరిష్కరించాలని అధికారులు యజమానులు చాలా తేలిక భావంతోటి అవమానపరుస్తున్నటువంటి వారిపై తగు చర్యలు తీసుకోవాలని వీరిని ప్రభుత్వం గుర్తించే పద్ధతిలో ఉండాలని ఆత్మగౌరవాన్ని ఎవరికించపరిచిన వదులుకునేది లేదని కాబట్టి అమాలి యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో భవిష్యత్తు ఉద్యమాలు నిర్వహిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో శ్రీను ఎల్లయ్య మల్లేష్ ఉమేష్ రాములు ఏలేందర్ వీరన్న పుల్లయ్య సత్తయ్య తదితరులు పాల్గొన్నారు

# రామన్నపేటను నియోజకవర్గ కేంద్రంగా ప్రకటించాలి

● ఉద్యమకారుల డిమాండ్ ● రామన్నపేట నియోజకవర్గ సాధన సమితి అధ్యక్షులు కామ్రేడ్ రెబ్బాస్ రాములు




**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 12:** 1952 సంవత్సరంలో ఏర్పడిన రామన్నపేట,2009 వరకు ఆరుట్ల రామచంద్రారెడ్డి నుండి మొదలు పెడితే కాశీరాం, కొమ్ము పాపయ్య, గుర్రం యాదగిరి రెడ్డి, ఉప్పునూతల పురుషోత్తం రెడ్డి మొదలగు మహానుభావులు ప్రాతినిధ్యం వహించారు.రామన్నపేటలో నియోజకవర్గ పరిధిలో ఉన్న ఆరు మండలాల ప్రజల బాగోగుల కోసం ఒక గవర్నమెంట్ హాస్పిటల్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రైవేట్ ఐఐటి, సబ్ కోర్ట్ మొదలైన అనేక ప్రభుత్వ సంస్థలు ప్రజల సౌకర్యార్థం రామన్నపేటలో నిర్మించారు.ఇదే నియోజకవర్గాన్ని 2008 సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ ఆయంలో జనాభా శాతం తగ్గిందని రామన్నపేటను డిలిమిటేషన్ కమిటీ రద్దు చేసింది.ఇప్పుడు ఇదే నియోజకవర్గాన్ని చౌటుప్పల్, నారాయణపూర్, రామన్నపేట, వలిగొండ, మోత్కూర్ కలిపి నియోజకవర్గ పునర్విభజన శాతం పెరిగిన ప్రకారం ఉమ్మడి నల్లగొండ జిల్లాకు మూడు నియోజకవర్గాలుగా ఇస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.అందుకు అనుగుణంగా రామన్నపేటను పాత నియోజకవర్గంగా ప్రకటించాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేయాలని రామన్నపేట నియోజకవర్గ సాధన కమిటీ డిమాండ్ చేస్తున్నది.

# ఘనంగా షాద్ నగర్‌లో మిలాద్ ఉన్ నబి భారీ ర్యాలీ...

● ఆవాజ్ దో..హం ఏక్ హై





**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 12:** ఆవాజ్తో హమ్ ఏక్ హై.. అంటూ ముస్లింలంతా ముందుకు కదలారు.. పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి ఐక్యత పథాన్ని చాటారు.. ప్రపంచ శాంతి కోసమే ఈ ర్యాలీ అని ముస్లిం పండితులు ఉద్ఘాటించారు.. మిలాద్ ఉన్ నబి సందర్భంగా ఈ ర్యాలీ జరిగింది. పటేల్ రోడ్డులోని మసీదు నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ ప్రధాన రహదారి, పాత జాతీయ రహదారుల మీదుగా సాగి ఫరూక్ నగర్ మండల కేంద్రంలో ముగిసింది. ఈ సందర్భంగా షాద్ నగర్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎస్ లక్ష్మీనారాయణ పట్టణ సిఐ విజయ్ కుమార్ తదితర పోలీసు సిబ్బంది గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. సదర్ ఖాజీ సయ్యద్, ముక్తారలీ సాహెబ్, మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, ఎండి ఇబ్రహీం, జమ్రుద్ ఖాన్, ఎండి గౌస్, ఎజాస్ అడ్డు, సర్వర్ పాషా, జామి సాహెబ్, గౌస్ జానీ, ఎండి అజార్, మసూద్ ఖాన్, ముబారక్ ఖాన్, సయ్యద్ ఖాదీర్, ఎండి ఇసాక్, మొహమ్మద్ జాంగిర్ , మహమ్మద్ అలియాస్ షేర్ గౌస్, బాబా గౌరీ, మోబిన్ ఖాన్,తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# అమెరికన్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడడమే సీతారాం ఏచురికి మనమిచ్చే ఘన నివాళి

● సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య




**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 12:** అమెరికన్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడడమే సీతారాం ఏచూరి కి మనమిచ్చే ఘన నివాళి అని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య అన్నారు. స్థానిక సిపిఎం మండల కార్యాలయంలో సిపిఎం పూర్వ అఖిల భారత కార్యదర్శి సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీతారాం ఏచూరి ప్రపంచ కమ్యూనిస్టు నాయకుల్లో ఒకరిగా పేరుగాంచి ఉత్తమ పార్లమెంటేరియన్ గా చివరిదాకా ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రజల పక్షాన నిలిచే ప్రజా గొంతుకయ్యారన్నారు. ఎమర్జెన్సీ కాలాన్ని ఎదిరించి విద్యార్థి దశ నుండి ఎరిగి భారత కమ్యూనిస్టు రాజకీయాల్లో కీలక భూమిక పోషించారని అన్నారు. ఆయుధ సంపత్తితో ప్రపంచ దేశాలను భయాందోళనకు గురి చేస్తున్న అమెరికన్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ఉద్యమించడమే సీతారాం ఏచూరి కి మనం ఇచ్చే ఘన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, కార్యదర్శివర్గ సభ్యులు కందుల హనుమంతు, కల్లూరి నాగేష్, మండల కమిటీ సభ్యులు ఎండి రషీద్ ఆవనగంటి నాగేష్, డివైఎఫ్ఐ మండల అధ్యక్షుడు శానగొండ రామచంద్రం, పల్లె సత్యం, శాఖా కార్యదర్శులు తాళ్లపల్లి జితేందర్, గుండాల ప్రసాద్, గోగు లింగస్వామి, గట్టు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# చరిత్రలో లిఖించదగినది తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం

● సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహ్మా



**తొలి అక్షరం/రామన్నపేట సెప్టెంబర్ 12:** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల సందర్భంగా రామన్నపేట సిపిఐ పార్టీ మండల సమితి ఆధ్వర్యంలో నాగిరెడ్డిపల్లి లో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని ముందుండి నడిపించిన రావి నారాయణ రెడ్డి స్థూపం వద్ద నివాళులు అర్పించి మాట్లడుతూ, భూమి కోసం ,భుక్తి కోసం తెలంగాణ ప్రజల విముక్తి కోసం జరిగిన గెరిల్లా యుద్ధ చరిత్ర ను, నేడు కేంద్ర ప్రభుత్వ బిజేపీ పార్టీ వక్రీకరిస్తూ హిందూ ముస్లింల మధ్య జరిగిన పోరాటం గా నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని, చరిత్రను చదివితె, తిరగ వెస్తే అందరికి తెలుస్తుందని, మీరు నమ్మిస్తె నమ్మరని గుర్తుంచుకోవాలని అన్నారు, చరిత్ర ఒకరకంగా ఉన్నప్పుడు, మీ రాజకీయాల కోసం వేరేలా చిత్రీకరించే ప్రయత్నం చేస్తె ప్రజలు తిరగబడతారని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు..తెలంగాణ సాయుధ పోరాటాన్ని ప్రభుత్వం పాఠ్యాంశంలో చేర్చి ప్రజలకు, ఇప్పటి యువతకు తెలిసేలా చేయాలన్నారు, తెలంగాణ సాయుధ పోరాటంలో 4500 మంది యువ కమ్యూనిస్టులు ప్రాణత్యాగం చేసారని, మూడువేల గ్రామాలకు విముక్తి కలిపించారని, 10వేల ఎకరాల భూములను పేదలకు పంచిన ఘనత కమ్యూనిస్టుల దని గుర్తుంచుకోవాలన్నారు... ప్రభుత్వం సెప్టెంబర్ 17 వ తేదిని విలీన దినోత్సవాన్ని అధికారికంగా జరిపించాలని కోరారు.. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు బాలగోని మల్లయ్య, గంగాపురం వెంకటయ్య, గాలయ్య, ఊట్కూరి కృష్ణ, పెండెం రవీందర్, ఏనూతుల రమేష్, చిందెం మల్లేష్, పల్లే మల్లేష్ తదితరులు పాల్గొన్నారు..

# నిధులు లేవు.. అయినా ఆదుకుంటున్నాం..

● నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వమే భరోసా.. ● షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

● కొత్తూరు, నందిగామ మండలాల కళ్యాణ లక్ష్మి, సీఎం సహాయ నిధి చెక్కులు అందజేత




**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 12:** ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వం వద్ద నిధులు లేవు.. ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉంది.. అయినా వెనక్కి తగ్గకుండా నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో కొత్తూరు, నందిగామ మండలాల లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులతో పాటు, సీఎం సహాయనిధి చెక్ లను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా ఒక నిరంతర ప్రక్రియ గా దీనిని కొనసాగించడం జరుగుతుందన్నారు. అనారోగ్య బాధితులకు ఆరోగ్యశ్రీ తో పాటు అత్యవసర పరిస్థితుల్లో ఇబ్బందులు నివారించే దిశగా సీఎం సహాయనిధి ద్వారా చెక్కులు అందజేస్తున్నామని వెల్లడించారు. రెండు కలిపి రూ. 24 లక్షల రూపాయలను 80 చెక్కుల రూపంలో అందిస్తున్నామని వెల్లడించారు. ఆరోగ్య సమస్యలతో సతమయ్యే నిరుపేదలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల సీనియర్ కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ పరిధిలోని ఏడవ వార్డ్ తిరుమల మెగా టౌన్ షిప్‌లో సిసి రోడ్డు పనులు ప్రారంభం

● సిసి రోడ్డు పనులు మంజూరు చేయించినందుకు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు



**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 12:** షాద్ నగర్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాతగా పేరు సంపాదించుకుని, ఏ కాలనీవాసులు ఏం అడిగినా కాదనకుండా అందరి సమస్యలు తీర్చుకుంటూ పోతూ ఈ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులను ఎలాంటి ఆటంకాలు లేకుండా నియోజకవర్గ అభివృద్ధి తన ధ్యేయంగా సాగుతున్న ఎమ్మెల్యే మన వీర్లపల్లి శంకర్. ఇచ్చిన వాగ్దానాలన్నింటిని ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా నిలుస్తున్న ఏకైక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్. అలాగే ఈరోజు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో మంజూరైన షాద్నగర్ పట్టణంలోని 7వ వార్డులో గల తిరుమల మెగా టౌన్షిప్ కాలనీలో శుక్రవారం నాడు వార్డ్ కాంగ్రెస్ ఇంచార్జ్ ప్రవీణ్ సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న సిసి రోడ్డు పనులకు నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపాలిటీలోని వార్డుల అభివృద్ధితో పాటు 7వ వార్డు అభివృద్ధికి కూడా ఎమ్మెల్యే కృషి చేస్తుండడంతో కాలనీ మరింత సుందరంగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు సీనియర్ జర్నలిస్ట్ మాణిక్ ప్రభు, రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి రాములు సార్, రాములు గౌడ్, రమేష్, ఆంజనేయులు గౌడ్, రోమన్ రెడ్డి, సిమ్మయ్య, శివారెడ్డి, రవి, పురుషోత్తం, శివ, శ్రీ పాల్, మహిళలు పాల్గొన్నారు.

# మైనార్టీల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**జేపీ దర్గాలో కడప పీర్ భాయ్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు**

**కార్యక్రమానికి హాజరైన పలువురు నాయకులు**





**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 12:** మైనార్టీల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ పరిధిలోని హజ్రత్ జహంగీర్ పీర్ దర్గాలో కడప పీర్ భాయ్ ఆధ్వర్యంలో మిలాద్ ఉన్ నబీ ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తదితర పార్టీ శ్రేణులు మైనార్టీ నాయకులతో కలిసి కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కడప పీర్ ఏర్పాటుచేసిన దట్టిలను హజరత్ జహంగీర్ పీర్ బాబాకు భక్తిశ్రద్ధలతో సమర్పించారు. అనంతరం ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ..కడప పీర్ భాయ్ ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రత్యేక ఫాతిహాలకు తనను ఆహ్వానించడం ఆనందంగా ఉందని ఇలాంటి ఆధ్యాత్మిక చింతన కార్యక్రమాలను ఎల్లప్పుడూ చేపడుతుండడం జహంగీర్ పేరు దర్గా అభివృద్ధి కోసం పాటుపడుతూ ఉండడం సంతోషమని అన్నారు. జేపీ దర్గా అభివృద్ధికి మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే శంకర్ తదితరులను ఘనంగా సన్మానించారు.

# ఒంగోల్ ట్రిపుల్ ఐటి ఇంచార్జ్ డైరెక్టర్‌గా కుమార స్వామి గుప్తా

**తొలి అక్షరం/వేంపల్లె సెప్టెంబర్ 12 :**-ప్రస్తుతం ఇడుపులపాయ ఆర్కే వ్యాలీ డైరెక్టర్ గా ఉన్న కుమార స్వామి గుప్తా ను ఒంగోలు త్రిబుల్ ఐటీ డైరెక్టర్‌గా నియమితులయ్యారు.ఈ మేరకు ఆయనకు ఛాన్సలర్ మధుమూర్తి రిజిస్టర్ అమరేంద్రాలు ఉత్తర్వులు పంపించారు.తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకు ఒంగోలు క్యాంపస్ ఇన్చార్జ్ డైరెక్టర్ గా కుమార స్వామి గుప్తా కొనసాగుతారు. దీంతో ఇడుపులపాయ, ఒంగోలు ట్రిపుల్ ఐటీ లకు కుమారస్వామి గుప్తా డైరెక్టర్ గా వ్యవహరిస్తారు.

# ఘనంగా ఊయల ఫంక్షన్

**- కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో**

**సహృదయ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, సెప్టెంబర్ 12:** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం నాంచారిపేట గ్రామ వాస్తవ్యులు కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ చైర్పర్సన్ కంది చంద్రకళ వెంకట్ రాంరెడ్డి మనుమరాలు మోక్షిత రెడ్డి ఊయల ఫంక్షన్ స్వగృహం నాగారంలో ఘనంగా బంధు మిత్రులతో వేడుకగా జరుపుకున్నారు. అనంతరం ఈ సందర్భంగా బోడుప్పల్ లో గల సమృదయ అనాధ ఆశ్రమంలో 40 మంది వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ చంద్రకళ వెంకట్ రాంరెడ్డి మాట్లాడుతూ మనం సంతోషంగా జరుపుకునే వేడుకలు బంధువులు స్నేహితులతో తోపాటు వృద్ధులకు ఇలాంటి కార్యక్రమాలు చేయడం మా కుటుంబానికి చాలా సంతోషాన్నిస్తుందని అన్నారు. ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి కంది అనిల్ కుమార్ రెడ్డి ,ఫౌండేషన్ డైరెక్టర్ కంది హర్షవర్ధన్ రెడ్డి ,ఏనుగు నరేష్ రెడ్డి ,వంశీ , పచ్చిమట్ల శివ ,బచ్చే చరణ్ తదితరులు పాల్గొన్నారు.

**షాద్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో**

# జాబ్ డ్రైవ్ నిర్వహణ






**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 12:** షాద్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 'అరబిందో ఫార్మా కంపెనీ' సౌజన్యంతో జాబ్ డ్రైవ్ ను నిర్వహించారు. ఈ జాబ్ డ్రైవ్ కు కళాశాల పూర్వ విద్యార్థులే కాకుండా వివిధ కళాశాలల నుండి డిగ్రీ విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ చైర్మన్ శ్రీ వి.బాలకిష్టారెడ్డి, పాలమూరు విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సర్ ప్రొఫెసర్ జి.ఎన్.శ్రీనివాస్ పాల్గొన్నారు. కౌన్సిల్ చైర్మన్ బాలకిష్టారెడ్డి జాబ్ డ్రైవ్ ను ప్రారంభించి, ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు ఎంతో ప్రతిభ కలవారని, మరియు కెమిస్ట్రీ సబ్జెక్టు విద్యార్థులకు నేడు ఎన్నో జాబ్ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. మీ ముంగిటకు వచ్చిన ఇటువంటి జాబ్ డ్రైవ్ అవకాశాలను ఉపయోగించుకొని ఉద్యోగాలు సాధించాల ని విద్యార్థులను కోరారు. వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జి.ఎన్.శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు ప్రతిభావంతులైనప్పటికీ ఇటువంటి జాబ్ డ్రైవ్ లలో పాల్గొన్న అనుభవం లేనందువల్ల, తగిన సామర్థ్యం కనబరచకపోయినప్పటికీ, వారిని రిక్రూట్ చేసుకుంటే వారు ఆయా ఉద్యోగాలలో తమ నైపుణ్యాన్ని చూపగలరని అరబిందో ఫార్మా కంపెనీ ప్రతినిధికి తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎల్.కమల ముఖ్య అతిథులను శాలువాలు, పూల మొక్కలతో సత్కరించారు. ఫార్మా కంపెనీ ప్రతినిధి జి.ఆనంద్ కుమార్ 9మంది పురుషులు, 26 మంది మహిళలు మొత్తం 35 మంది అభ్యర్థులకు ఇంటర్వ్యూ నిర్వహించి, 17 మందిని ఎంపిక చేశారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన చైర్మన్ బాలకిష్టారెడ్డి, వి.సి. ప్రొ.శ్రీనివాస్ కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో వైస్ -ప్రిన్సిపాల్ పి.శ్రీనివాసులు, రసాయన శాస్త్ర అధ్యాపకులు జి.విజయ జ్యోతి, హరితహారం కన్వీనర్ డా.ఎస్.రవి ప్రసాద్, అకాడమిక్ కో-ఆర్డినేటర్ డా.సి.శాంతి, ఐ.క్యూ.ఎ.సి. కో-ఆర్డినేటర్ డి.దేవయ్య, అధ్యాపకులు డా.జయ కాగడ, డా.పి.సత్యనారాయణ, డా.నదీరా బేగం, డా.అనురాధ, కృష్ణవేణి, యాదగిరి, అరుణ, చామంతి, సుష్మిత, నాగలింగం, సందీప్, మురళిలతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## అహోబిలంలో మాజీ ఎమ్మెల్యే గంగుల పూజలు

**తొలి అక్షరం/ఆళ్లగడ్డ :** ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన అహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి శుక్రవారం పూజలు నిర్వహించారు. ఆయన రాక సందర్భంగా ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆలయంలో కొలువుదిన శ్రీ ప్రహ్లాద వరద స్వామి అమృతవల్లి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

# సృష్టికర్త ఒక్కడే అయనకు ఎవరూ సాటిరారు..

**షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి**

**మహ్మద్ ప్రవక్త ముఖ్యమైన భోధనలు కావాలి ఆదర్శం**

**జహంగీర్ పీర్ దర్గాలో మైనార్టీలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు**

**బాబా భక్తులకు అన్నదానం చేసిన మాజీ ఎమ్మెల్యే**

**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 12:** సృష్టికర్త ఒక్కడే, అయనకు ఎవరూ సాటిరారు.. అత్యంత దయామయుడు కరణామయుడు. త్రిలోకాధిపతి అజేయుడనీ ముస్లిం సమాజానికి దిక్సూచిగా నిలిచి సమాజాన్ని చైతన్యవంతం చేసి మంచి దారిలో నడిపించిన మహాత్ముడు మహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం అని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి అన్నారు. కొత్తూరు మండలం హజ్రత్ జహంగీర్ పీర్ దర్గాలో కడప పీర్ భాయ్ ఆధ్వర్యంలో మిలాద్ ఉన్ నబి సందర్భంగా ఏర్పాటుచేసిన ఆధ్యాత్మిక సామాజిక సేవా కార్యక్రమాలను మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా బాబాకు దట్టిలను సమర్పించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. భక్తులు ఎంతోమంది సామాజిక ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలను స్వచ్ఛందంగా చేపట్టడం అభినందనీయమని



కొనియాడారు. మహమ్మద్ ప్రవక్త చూపిన ఆశయ సాధనలో సంవత్సరంలో ఒక నెల రంజాన్ లో ఉపవాసం వుండాలనీ తన సంపాదన లో ఒక వంతు అత్యంత పేదవారికి దానం చేయాలి ( జకాత్) ఇచ్చే విధంగా అదెందుకు శివ కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని అన్నారు. అదేవిధంగా ప్రతి రోజు 5 పూటలు నమాజ్ భగవన్నామస్మరణం చేయాలి, ప్రాతఃకాలం, మిట్ట మధ్యాహ్నం, గోధూళివేళ, అసురసంధ్య, మరియు పడుకునేముందు ప్రార్థనలు చేసి ఇతరులకు ఆదర్శంగా ఉంటారని అన్నారు. జీవితంలో ఒకసారి తన కష్టార్జితంతో హజ్ చేయాలి, అదికూడ తన భాధ్యతలన్నీ సక్రమంగా నిర్వర్తించిన తరువాత తన ఆస్తిని సరిసమానంగా తన సంతానానికి పంచిపెట్టాలి, ఆ తరువాతనే హజ్ స్వీకరించబడుతుందనీ ఎన్నో కఠోర నియమాలతో ఇస్లాం మతం ముడిపడి ఉందని అలాంటి మతంలో పుట్టి సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్న ముస్లింలకు ముఖ్యంగా భక్తులకు అందరికీ తన అభివందనాలు తెలిపారు.



# రామేశ్వరం దేవాలయం అపరిశుభ్రత కాటేస్తోంది

**గుండంలో మురుగు, భక్తులకు అసౌకర్యం**

**పవిత్ర క్షేత్రానికి మచ్చతెచ్చే మద్యం దుకాణాలు**

**ఉత్సవాల్లోనే శుభ్రత... ఆ తర్వాత నిర్లక్ష్యం**

**సమగ్ర అభివృద్ధి కోసం తక్షణ చర్యలు అత్యవసరం**

**ప్రతిష్ఠను కాపాడండి... పుణ్యక్షేత్రానికి శాశ్వత పరిశుభ్రత చేపట్టాలి**

**దేవాదాయ శాఖ నిధులు ఎక్కడ?...రామేశ్వరం అభివృద్ధి ప్రశ్నార్థకమే...?**

**తొలి అక్షరం/షాద్ నగర్, సెప్టెంబర్ 12:** శతాబ్దాల చరిత్ర, ఆధ్యాత్మిక వైభవం, భక్తుల విశ్వాసానికి చిహ్నంగా నిలిచిన ఫరూక్‌నగర్ మండలంలోని రామేశ్వరం దేవాలయం నేడు అపరిశుభ్రత వలయంలో చిక్కుకొని, అభివృద్ధిలో అగాధంలోకి జారిపోతోంది. ఈ పవిత్ర క్షేత్రం యొక్క దీనస్థితి భక్తుల హృదయాలను కలచివేస్తోంది. **గుండంలో మురుగు, భక్తులకు అసౌకర్యం** దేవాలయ ఆవరణలోని గుండం చెత్త, మురుగునీటితో నిండి, దుర్వాసనతో భక్తులను విసిగిస్తోంది. విశ్రాంతి కేంద్రాలు అపరిశుభ్రతతో అస్తవ్యస్తంగా మారి, యాత్రికులు క్షణకాలం కూడా అక్కడ గడపలేని దుస్థితి నెలకొంది. ఆలయ పరిసరాలు చెత్తాచెదారంతో నిండిపోయి, మౌలిక సదుపాయాలు లేక భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గుండం శుభ్రతకు ప్రత్యేక బృందం, చెత్త సేకరణకు గ్రామ పంచాయతీ నుండి శాశ్వత సిబ్బంది కేటాయింపు ఏర్పాటు చేయాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు. **పవిత్ర క్షేత్రానికి మచ్చతెచ్చే మద్యం దుకాణాలు** దేవాలయం ఎదుట, పరిసరాల్లో విరివిగా ఉన్న మద్యం దుకాణాలు భక్తుల మనోభావాలను క్షోభపెడుతున్నాయి. పవిత్ర క్షేత్రంలో కల్లు కాంపౌండ్లు, బెల్ట్ షాపుల వంటి అనైతిక వాతావరణం భక్తుల ఆగ్రహాన్ని రెట్టింపు చేస్తోంది. ఈ దుకాణాలను వెంటనే తరలించాలని, కనీసం 1 కి.మీ. పరిధిలో మద్యం దుకాణాలపై నిషేధం విధించే శాసనబద్ధ చర్యలు చేపట్టాలని భక్తులు కోరుతున్నారు. **ఉత్సవాల్లోనే శుభ్రత... ఆ తర్వాత నిర్లక్ష్యం** శివరాత్రి వంటి ప్రధాన ఉత్సవాల సమయంలో మాత్రమే అధికారులు తాత్కాలిక శుభ్రత, అలంకరణలు చేపడతారు. ఉత్సవాలు ముగిసిన వెంటనే ఆలయం మళ్లీ అపరిశుభ్రత ఊబిలోకి జారిపోతోంది. ఈ నిర్లక్ష్యం కొనసాగితే రామేశ్వరం దేవాలయం యొక్క పవిత్ర ప్రతిష్ఠకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని యాత్రికులు హెచ్చరిస్తున్నారు. శుద్ధ తాగునీరు, విశ్రాంతి గృహాలు, పార్కింగ్ స్థలాలు, మరుగుదొడ్లు, శానిటేషన్ వంటి మౌలిక సదుపాయాలను కల్పించాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు. **సమగ్ర అభివృద్ధి కోసం తక్షణ చర్యలు అత్యవసరం** దేవాదాయ శాఖ ద్వారా ప్రత్యేక నిధులు కేటాయించి, సమగ్ర అభివృద్ధి ప్రణాళికను రూపొందించాలి. CSR నిధులు, దాతల సహకారంతో ఆలయ అభివృద్ధికి చర్యలు చేపట్టాలి. భక్తులు, స్థానిక ప్రతినిధులు, అధికారులతో కూడిన పర్యవేక్షణ కమిటీ ఏర్పాటు చేసి, ప్రతి నెలా శుభ్రత, అభివృద్ధి పనులను సమీక్షించాలి. **ప్రతిష్ఠను కాపాడండి... పుణ్యక్షేత్రానికి శాశ్వత పరిశుభ్రత చేపట్టాలి** రామేశ్వరం దేవాలయం కేవలం పేరుకు ప్రఖ్యాత క్షేత్రంగా మిగిలిపోకుండా, భక్తి విశ్వాసాలకు నిజమైన చిహ్నంగా నిలవాలంటే తక్షణ, శాశ్వత చర్యలు అత్యవసరం. ప్రభుత్వం, దేవాదాయ శాఖ అధికారులు ఈ పవిత్ర క్షేత్రం యొక్క ప్రతిష్ఠను పరిరక్షించేందుకు పటిష్ఠ చర్యలు చేపట్టాలని భక్తులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇలాగే నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తే ... పుణ్యక్షేత్రం




యొక్క ఆధ్యాత్మిక వైభవానికి మరపురాని మచ్చ పడే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# విద్యార్థుల భవితవ్యంపై నిరసన జ్వాల




**- ఎబివిపి ఉప్పల్ జిల్లా ఆధ్వర్యంలో మహా ధర్నా**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి (పి. సైదులు), సెప్టెంబర్ 12:** తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న పెండింగ్ స్కాలర్‌షిప్‌ల సమస్యపై విద్యార్థి సంఘాలు, యువజన సంఘాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.దీనిలో భాగంగా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఎబివిపి) ఉప్పల్ జిల్లా ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట భారీ ధర్నా నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్‌లో ఉన్న రూ.8,400 కోట్ల స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.విద్యార్థులు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులు వారి భవిష్యత్తుపై ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యంపై ఈ నిరసన ఒక తీవ్రమైన హెచ్చరికగా మారింది. పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఉన్నత విద్య అందని ద్రాక్షలా మారకుండా స్కాలర్‌షిప్‌లు ఒక వరం లాంటివి.కానీ, రాష్ట్ర ప్రభుత్వం సుమారు రూ.8,400 కోట్ల స్కాలర్‌షిప్‌లను విడుదల చేయకుండా నిలిపివేయడం వల్ల వేలాది మంది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఫీజులు చెల్లించలేక కళాశాలలు వారిని ఒత్తిడి చేస్తుండడం, హాస్టల్ ఫీజులు పెండింగ్‌లో ఉండటం, రోజువారీ అవసరాలకు కూడా డబ్బులు లేకపోవడం వంటి సమస్యలతో వారు సతమతమవుతున్నారు.ఇది కేవలం ఆర్థిక సమస్య మాత్రమే కాదు, వారి మానసిక ఆరోగ్యంపైనా, భవిష్యత్తుపైనా తీవ్ర ప్రభావం చూపుతోంది.ఈ సమస్యను వెంటనే పరిష్కరించకపోతే, చాలామంది విద్యార్థులు తమ చదువును మధ్యలోనే నిలిపివేయాల్సిన దుస్థితి ఏర్పడుతుందని ఎబివిపి నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. **కలెక్టరేట్ కార్యాలయం ఎదుట మహా పోరాటం:** ఎబివిపి ఉప్పల్ జిల్లా ఆధ్వర్యంలో జరిగిన ఈ ధర్నాలో ఎల్.బి.నగర్ విభాగ్ కన్వీనర్ శ్యామ్ కిరణ్, ఉప్పల్ జిల్లా కన్వీనర్ బుర్ర అఖిల్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భాను,జిల్లా ఖేల్ భారత్ కన్వీనర్ సాయిలోకేష్, ఉప్పల్ నగర కార్యదర్శి సంతోష్, ఘట్కేసర్ నగర కార్యదర్శి మనీష్, ఈసిఐఎల్ నగర కార్యదర్శి ధీరజ్, కీసర నగర కార్యదర్శి ప్రణయిని వంటి కీలక నాయకులు పాల్గొన్నారు.వారి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కార్యకర్తలు, వందలాది మంది విద్యార్థులు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ, ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండించారు. **డిమాండ్లు మరియు భవిష్యత్ కార్యాచరణ:** ఈ నిరసనలో ఎబివిపి నాయకులు ప్రధానంగా రెండు డిమాండ్లను ముందుకు తెచ్చారు. పెండింగ్‌లో ఉన్న రూ.8,400 కోట్ల స్కాలర్‌షిప్‌లను తక్షణమే విడుదల చేయాలి. స్కాలర్‌షిప్‌ల పంపిణీకి ఒక నిర్దిష్ట సమయ ప్రణాళికను రూపొందించి, ప్రతీ సంవత్సరం సకాలంలో స్కాలర్‌షిప్‌లు విద్యార్థుల ఖాతాల్లో జమ అయ్యేలా చూడాలి. ఈ ధర్నా ఒక ఆరంభం మాత్రమేనని, ప్రభుత్వం స్పందించకపోతే ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఎబివిపి నాయకులు హెచ్చరించారు.భవిష్యత్తులో రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు, విద్యా సంస్థల బంద్‌లకు కూడా పిలుపునిస్తామని వారు స్పష్టం చేశారు. విద్యార్థుల హక్కుల కోసం, వారి భవిష్యత్తు కోసం ఎబివిపి నిరంతరం పోరాడుతుందని వారు పునరుద్ఘాటించారు. ఎబివిపి ఉప్పల్ జిల్లా ఆధ్వర్యంలో జరిగిన ఈ ధర్నా కేవలం ఒక నిరసన మాత్రమే కాదు.ఇది రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంపై, విద్యార్థుల భవిష్యత్తుపై చూపుతున్న నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది. విద్యార్థుల డిమాండ్లను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి, తక్షణమే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేకపోతే, ఈ నిరసన జ్వాలలు రాష్ట్రవ్యాప్తంగా మరింత ఉధృతమై, ప్రభుత్వంపై తీవ్రమైన ఒత్తిడిని పెంచే అవకాశం ఉంది. విద్యార్థుల భవితవ్యంపై ప్రభుత్వం ఇకనైనా దృష్టి సారించాలని, వారి హక్కులను కాపాడాలని ఈ నిరసన గట్టిగా తెలియజేసింది.

# పాకిస్తాన్‌తో మ్యాచ్‌లో కుల్దీప్ యాదవ్ ఆడేనా

ఆసియా కప్ లో శుభారంభం చేసిన టీమిండియా ఇప్పుడు పాకిస్థాన్‌తో జరిగే మ్యాచ్‌కు సిద్ధమవుతోంది. రెండు దేశాలకు ఇది ప్రతిష్టాత్మకమైన మ్యాచ్. కాబట్టి, రెండు జట్లు గెలవాల్సిన ఒత్తిడిలో ఉన్నాయి. అందువల్ల, రెండు జట్లు బలమైన జట్టుతో మైదానంలోకి దిగనున్నాయి. ఇదిలా ఉండగా, టీమిండియా గురించి మాట్లాడితే, యూఏఈతో జరిగిన మ్యాచ్‌లో ఒకే ఓవర్‌లో 3 వికెట్లు తీసిన కుల్దీప్ యాదవ్‌కు పాకిస్థాన్‌తో జరిగే జట్టులో చోటు దక్కడం సందేహమేనని సంజయ్ మంజ్రేకర్ అన్నారు. దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో యూఏఈ జట్టు కేవలం 57 పరుగులకే ఆలౌట్ అయింది. ఇంత తక్కువ స్కోరుకే జట్టును ఆలౌట్ చేయడంలో కీలక పాత్ర పోషించిన కుల్దీప్ 2.1 ఓవర్లలో కేవలం 7 పరుగులకు 4 వికెట్లు తీసి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. అయితే, తదుపరి మ్యాచ్‌లో కుల్దీప్‌కు అవకాశం లభించదని సంజయ్ మంజ్రేకర్ సోషల్ మీడియాలో ఒక పోస్ట్‌ను షేర్ చేశాడు. ప్రముఖ వ్యాఖ్యాత సంజయ్ మంజ్రేకర్ తన %శ% ఖాతాలో 'ఒకే ఓవర్‌లో 3 వికెట్లు తీసిన తర్వాత కుల్దీప్ యాదవ్ తదుపరి మ్యాచ్ ఆడకపోవచ్చు' అని రాసుకొచ్చాడు. ఇంత మంచి ప్రదర్శన ఇచ్చినప్పటికీ, కుల్దీప్ తదుపరి మ్యాచ్‌లో అవకాశం రాకపోవచ్చు అని మంజ్రేకర్ ఎందుకు అన్నాడోనని మీరందరూ ఆలోచిస్తుండవచ్చు. కానీ సమాధానం ఏమిటంటే, మంజ్రేకర్ ఈ పోస్ట్‌ను టీమిండియా మేనేజ్‌మెంట్‌ను ఎగతాళి చేస్తూ షేర్ చేశాడన్నమాట. నిజానికి, మంజ్రేకర్ ప్రకటన వెనుక కారణం టీం ఇండియాలో కుల్దీప్ కెరీర్. కుల్దీప్ 2017 లో టీం ఇండియా తరపున అరంగేట్రం చేశాడు. కానీ, అప్పటి నుంచి చాలాసార్లు జట్టు నుంచి తొలగించారు. చాలా సందర్భాలలో, అతని మంచి ప్రదర్శన ఉన్నప్పటికీ, అతను ప్లేయింగ్ 11 నుంచి లేదా జట్టు నుంచి తొలగించారు. ముఖ్యంగా టెస్ట్ క్రికెట్‌లో అతని ప్రస్థానం ప్రశ్నార్థకంగా మారింది. 2019 లో, ఆస్ట్రేలియాతో జరిగిన సిడ్నీ





టెస్ట్‌లో 5 వికెట్లు పడగొట్టినప్పటికీ, అతన్ని తొలగించారు. ఆ తర్వాత 2021 లో, అతనికి 1 టెస్ట్ మ్యాచ్ మాత్రమే ఆడే అవకాశం లభించింది. ఆ తర్వాత డిసెంబర్ 2022 లో, అతనికి మళ్ళీ ఆడే అవకాశం లభించింది. బంగ్లాదేశ్‌తో జరిగిన ఆ మ్యాచ్‌లో కుల్దీప్ మళ్లీ 5 వికెట్లు పడగొట్టాడు. అయినప్పటికీ, అతన్ని తొలగించారు. 2024లో నేరుగా జట్టులోకి తిరిగి వచ్చిన కుల్దీప్, గత సంవత్సరం మంచి ప్రదర్శన ఇచ్చినప్పటికీ ఆస్ట్రేలియా పర్యటన, ఆ తరువాత ఇంగ్లాండ్ పర్యటనలో ఒక్క టెస్ట్ మ్యాచ్ కూడా ఆడే అవకాశం రాలేదు. అదేవిధంగా, గత సంవత్సరం జరిగిన టీ20 ప్రపంచ కప్‌లో, అతనికి గ్రూప్ దశ మ్యాచ్‌లలో ఆడే అవకాశం రాలేదు. సూపర్-4 రౌండ్‌లో ఆడే అవకాశం వచ్చినప్పుడు అతను అద్భుతంగా రాణించాడు. దీని కారణంగా, అతని మంచి ప్రదర్శన తర్వాత టీం ఇండియా మేనేజ్‌మెంట్ చాలాసార్లు కుల్దీప్‌ను జట్టు నుంచి తప్పించడానికి ప్రయత్నించింది. అందుకే మంజ్రేకర్ అలాంటి పోస్ట్‌ను షేర్ చేశాడు.

# మనం మ్యాచ్ గెలుస్తామని నమ్మకం ఉంది

## పదే పదే మ్యాచ్ రద్దు చేయాలని అడగకూడదు

## టీమ్‌ఇండియా దిగ్గజం కపిల్ దేవ్



2025 ఆసియా కప్‌లో భారత్- పాకిస్థాన్ మ్యాచ్ కోసం క్రికెట్ లవర్స్ ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. మరో రెండు రోజుల్లో ఈ మోస్ట్ అవెయిటెడ్ మ్యాచ్ జరగనుంది. దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియం వేదికగా ఆదివారం (సెప్టెంబర్ 14)న రాత్రి 8 గంటలకు మ్యాచ్ ప్రారంభం కానుంది. దీంతో అందరి కళ్లీ ఈ పోరుపైనే ఉన్నాయి. టోర్నీ మొత్తంలో ఇదే హై వోల్టేజ్ మ్యాచ్ అనడంలో సందేహం లేదు. అయితే ఈ ఫైట్ కోసం ఓవైపు ఫ్యాన్స్ వెయిట్ చేస్తుంటే, మరోవైపు ఈ మ్యాచ్‌ను రద్దు చేయాలంటూ మరికొందరు అభిమానులు సోషల్ మీడియాలో ట్రెండ్ చేస్తున్నారు. పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో పాక్‌తో టీమ్‌ఇండియా క్రికెట్ ఆడవద్దంటూ కొందరు పోస్ట్‌లు షేర్ చేస్తున్నారు. మ్యాచ్‌ను రద్దు చేయాలంటూ కోరుతున్నారు. అయితే ఈ కాంట్రవర్సీపై టీమ్‌ఇండియా దిగ్గజం కపిల్ దేవ్ స్పందించారు. షెడ్యూల్ ప్రకారం ఈ మ్యాచ్ జరగనివ్వాలని కపిల్ దేవ్ ఫ్యాన్స్‌ను కోరాడు. పదే పదే మ్యాచ్ రద్దు చేయాలని అడగకూడదని అన్నాడు. మ్యాచ్‌ను రద్దు చేయడం బీసీసీఐ చేతుల్లోనో, పీసీబీ చేతుల్లోనో లేదని చెప్పాడు. ఆ నిర్ణయం తీసుకోవాల్సింది ఇరుదేశాల ప్రభుత్వాలని కపిల్ దేవ్ రీసెంట్‌గా మీడియాతో చిట్‌చాట్‌లో పేర్కొన్నాడు. "ఇది అద్భుతమైన జట్టు. టీమ్‌ఇండియాకు గుడ్ లక్. మనం మ్యాచ్ గెలుస్తామని నమ్మకం ఉంది. మన టీమ్ ట్రోఫీతో ఇంటికి తిరిగివస్తుందని ఆశిస్తున్నా. ఆటపైనే పూర్తిగా దృష్టి పెట్టండి. మ్యాచ్ నెగ్గడంపైనే ఫోకస్ ఉంచండి. మీ పని క్రికెట్ ఆడడమే. ఎవరూ కూడా మ్యాచ్ ఆడడాన్ని పెద్ద సమస్యగా మార్చకండి. ప్రభుత్వం తమ పని తాము చేసుకుంటుంది. ఆటగాళ్లు మీ పని మీరు చేయండి" అని కపిల్ దేవ్ అన్నాడు. కాగా, ఈ మ్యాచ్‌ను ఆపాలని కొందరు ఇటీవల సుప్రీంకోర్టును కూడా ఆశ్రయించారు. మ్యాచ్ జరగడానికి కొన్ని రోజులే ఉన్న నేపథ్యంలో తమ పిటిషన్‌ను త్వరగా విచారించాలని పిటిషన్లు విజ్ఞప్తి చేశారు. అయితే దానికి కోర్టు నిరాకరించింది. ఇది క్రికెట్ మ్యాచ్ మాత్రమే. ఇందులో తొందరేం లేదని కోర్టు పేర్కొంది. పహల్గామ్ టెర్రర్ ఎటాక్ తర్వాత భారత్- పాక్ మధ్య రాజకీయ సంబంధాలు మరింత క్షీణించాయి. దీంతో ఆసియా కప్ షెడ్యూల్ ప్రకటించినప్పటి నుంచి టోర్నీలో భారత్- పాక్ మ్యాచ్ ఉండడాన్ని కొందరు తప్పుబడుతున్నారు. ఈ పోరును బాయ్‌కట్ చేయాలంటూ ట్రెండ్ చేస్తున్నారు. అయితే ద్వైపాక్షిన సిరీస్‌లు తప్పా, మల్టీనేషనల్ టోర్నీల్లో పాక్‌తో ఆడేందుకు భారత ప్రభుత్వ పాలసీకి తాము కట్టుబడి ఉన్నామని బీసీసీఐ ఇప్పటికే స్పష్టం చేసింది. ఈ క్రమంలోనే భారత్ మల్టీనేషనల్ టోర్నీల్లోనే పాక్‌తో ఆడుతుంది. ద్వైపాక్షిక సిరీస్‌ల్లో ఎప్పటిలాగే నిషేధం కొనసాగుతుంది. కాగా, ఈ టోర్నీలో గడిచిన 16 ఎడిషన్లలో మొత్తం 19సార్లు ఢీ కొట్టాయి. ఇందులో భారత్ అత్యధికంగా 10 మ్యాచ్‌ల్లో నెగ్గింది. పాకిస్థాన్ ఆరు మ్యాచ్‌ల్లోనే విజయం సాధించింది. మరో 3 మ్యాచ్‌ల్లో ఫలితం తేలలేదు.

# షాహిద్ అఫ్రిదీ వివాదాస్పద వ్యాఖ్యలు



భారత్, పాకిస్థాన్ మ్యాచ్‌కి ముందు పాక్ మాజీ క్రికెటర్ షాహిద్ అఫ్రిదీ వివాదాస్పద వ్యాఖ్యలు చేశాడు. ఆసియా కప్ 2025లో భాగంగా ఈ నెల 14న అంటే ఆదివారం దుబాయ్ వేదికగా భారత్, పాక్ జట్లు తలపడనున్నాయి. ఈ క్రమంలో ఓ టీవీ షోలో పాల్గొన్న అఫ్రిదీ టీమిండియా మాజీ క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్‌పై పరోక్షంగా విమర్శలు గుప్పించాడు. కొంతమంది టీమిండియా క్రికెటర్లు తాము భారతీయులం అని నిరూపించుకునేందుకు ఆరాట పడుతున్నారని అన్నాడు. అలాగే పాకిస్థాన్‌తో భారత్ క్రికెటర్ ఆడేందుకు వేదికలు, టోర్నమెంట్లు అంటూ భారత్ సాకులు చెబుతోందని విమర్శించారు. ఇలా ద్వంద్వ వైఖరి అవలంభించడం సరికాదని అన్నాడు. ఆసియా కప్‌లో పాకిస్థాన్‌తో మ్యాచ్ ఆడొద్దనే డిమాండ్ వ్యక్తం అయినప్పటికీ.. బీసీసీఐ పాక్‌తో మ్యాచ్‌కు ఓకే చెప్పింది. కానీ, అంతకంటే ముందు రిటైర్డ్ ఆటగాళ్లు పాల్గొన్న లెజెండ్స్ టోర్నీలో మాత్రం భారత మాజీ క్రికెటర్లు పాకిస్థాన్‌తో మ్యాచ్ ఆడేందుకు నిరాకరించారు. లీగ్ దశలో ఒక మ్యాచ్‌లో, అలాగే సెమీ ఫైనల్ మ్యాచను పాకిస్థాన్‌తో ఆడాల్సి ఉండగా.. యువరాజ్ సింగ్ కెప్టెన్సీలోని టీమిండియా తమకు దేశం ముఖ్యం అంటూ పాకిస్థాన్‌తో మ్యాచ్‌ను రద్దు చేసుకుంది. దీనిపై ఆ టోర్నీలో పాక్ కెప్టెన్‌గా వ్యవహరించిన అఫ్రిదీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాడు. అప్పుడు ఆడని వాళ్లు, ఇప్పుడు ఆసియా కప్‌లో పాకిస్థాన్‌తో ఎలా ఆడతారంటూ ప్రశ్నించాడు. ఈ ద్వంద్వ వైఖరి సరికాదని, పూర్తిగా పాకిస్థాన్‌తో క్రికెట్ ఆడటమే మానుకోవాలని కూడా అన్నాడు.

# బంగ్లా చేతిలో హాంకాంగ్ ఓటమి

ఆసియా కప్ లో బంగ్లాదేశ్ శుభారంభం చేసింది. గురువారం అబుధాబిలోని షేక్ జయేద్ స్టేడియంలో జరిగిన మ్యాచ్ లో హాంకాంగ్ పై ఏడు వికెట్లతో గెలుపొందింది. అన్ని రంగాల్లో రాణించిన బంగ్లా.. కంఫర్టబుల్ విక్టరీని తన సొంతం చేసుకుంది. అంతకుముందు టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన హాంకాంగ్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 143 పరుగులు చేసింది. మిడిలార్డర్ బ్యాటర్ నిజఖాత్ ఖాన్ (40 బంతుల్లో 42, 2 ఫోర్లు, 1 సిక్సర్) తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. తస్కిన్ అహ్మద్, తంజిమ్ హసన్ షకీబ్, రిషాద్ హుస్సేన్ లకు తలో రెండు వికెట్లు లభించాయి. అనంతరం టార్గెట్ ను 17.4 ఓవర్లలోనే మూడు వికెట్లు కోల్పోయి 144 పరుగులు చేసి, బంగ్లా ఛేదించింది. లిటన్ దాస్ కెప్టెన్ ఇన్నింగ్స్ (39 బంతుల్లో 59, 6 ఫోర్లు, 1 సిక్సర్)తో సూపర్ ఫిఫ్టీ కొట్టి, టాప్ స్కోరర్ గా నిలిచాడు. బౌలర్లలో అతీఖ్ ఇక్బాల్ కు రెండు వికెట్లు దక్కాయి. ఈ ఫార్మాట్ లో హాంకాంగ్ పై బంగ్లాకిదే తొలి విక్టరీ




కావడం విశేషం. ఇక ఈ పరాజయంతో హాంకాంగ్ దాదాపుగా టోర్నీ నుంచి నిష్క్రమించింది. తొలి మ్యాచ్ లో ఆఫ్ఘనిస్తాన్ చేతిలోనూ ఓడిన హాంకాంగ్.. రెండు పరాజయాలతో అట్టడుగున నిలిచింది. ఏదైనా అద్భుతం జరిగితే తప్ప, ఆ జట్టు ఇంటిముఖం పట్టడం ఖాయమే. టాస్ గెలిచి ప్రత్యర్థిని బ్యాటింగ్ కు ఆహ్వానించిన బంగ్లాకు బౌలర్లు చక్కని సహకారం అందించారు. వరుస విరామాల్లో వికెట్లు తీస్తూ, ప్రత్యర్థిపై పై చేయి సాధించేలా చేశారు. ఈ ఇన్నింగ్స్ లో ఒక్క ఫిఫ్టీ భాగస్వామ్యం కూడా లేక పోవడం విశేషం. నిజఖత్ తోపాటు ఓపెనర్ జీషాన్ అలీ (30), కెప్టెన్ యాసిమ్ ముర్తుజా (28) మాత్రమే కాస్త ఫర్వాలేదనిపించారు. మిగతా వాళ్లు బ్యాట్లు ఎత్తేయడంతో హాంకాంగ్ ఓ మాదిరి స్కోరుకే పరిమితమైంది. దీంతో ప్రత్యర్థి ముందు కాస్త చిన్న టార్గెట్ నే నిర్దేశించింది. ఇక చిన్న టార్గెట్ తో బరిలోకి దిగిన బంగ్లాకు శుభారంభం దక్కలేదు. ఆరంభంలోనే ఓపెనర్లు పర్వేజ్ హుస్సేన్ ఈమన్ (19), తంజిద్ హసన్ (14) వికెట్లను కోల్పోయింది. వన్ డౌన్ బ్యాటర్ గా బరిలోకి దిగిన కెప్టెన్ లిటన్ దాస్ తన సత్తా చాటాడు. తౌహిద్ హృదయ్ (36 బంతుల్లో 35 నాటౌట్, 1 ఫోర్) తో కలిసి ఇన్నింగ్స్ నిర్మించాడు. ఒక ఎండ్ లో తౌహిద్ యాంకర్ రోల్ పోషించగా, దాస్ మాత్రం కాస్త వేగంగా ఆడాడు. ప్రత్యర్థి బౌలర్లను సునాయసంగా ఎదుర్కొన్న దాస్.. 33 బంతుల్లోనే ఫిఫ్టీ కొట్టాడు. ఈ క్రమంలో మూడో వికెట్ కు 95 పరుగులు జోడించాక, ఆఖర్లో దాస్ ఔటయ్యాడు. ఆ తర్వాత జాకీర్ అలీ తో కలిసి తౌహిద్ మిగతా లాంఛనాన్ని పూర్తి చేశాడు. అర్ధ సెంచరీ చేసిన దాస్ కే ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది. తర్వాత మ్యాచ్ లో శనివారం (ఈనెల 13న) శ్రీలంకతో బంగ్లా, సోమవారం (ఈనెల 15న) శ్రీలంకతోనే హాంకాంగ్ తలపడనుంది.

# ప్రభుత్వం సలహా మేరకు నడుచుకుంటాం

## • భారత్-పాక్ మ్యాచ్‌పై అరుణ్ ధుమాల్



ఆసియా కప్ 2025లో భాగంగా భారత్, పాకిస్థాన్ జట్లు తలపడనున్నాయి. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా ఉగ్రవాదుల ఏరివేతే లక్ష్యంగా భారత్ నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ తర్వాత ఈ రెండు దేశాలు తలపడటం ఇదే తొలిసారి. ఈ నేపథ్యంలో భారత్-పాక్ మ్యాచ్‌పై ఐపీఎల్ ఛైర్మన్ అరుణ్ ధుమాల్ ఓ కీలక ప్రకటన చేశారు. ప్టెంబర్ 14న భారత్, పాకిస్థాన్ మధ్య ఆసియా కప్ 2025లో భాగంగా కీలక మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్ కోసం ఇప్పటికే సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. భారత జట్టు ఇప్పటికే టోర్నమెంట్‌లో తన ప్రయాణాన్ని ప్రారంభించింది. సెప్టెంబర్ 10న యూఏఈతో జరిగిన మ్యాచ్‌లో భారత్ 9 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించి శుభారంభం చేసింది. అయితే ఈ భారత్-పాకిస్థాన్ మ్యాచ్‌ను చాలా మంది వ్యతిరేకిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఐపీఎల్ ఛైర్మన్ అరుణ్ ధుమాల్ దీనిపై తన అభిప్రాయానని వెల్లడించారు. అరుణ్ ధుమాల్ మాట్లాడుతూ.. " ఆసియా కప్ కోసం భారత జట్టుకు నా శుభాకాంక్షలు. ద్వైపాక్షిక మ్యాచ్‌ల విషయంలో పాకిస్తాన్‌తో ఆడబోమని ప్రభుత్వం తమ వైఖరిని స్పష్టం చేసింది. అయితే ఏసీసీ లేదా ఐసీసీ టోర్నమెంట్లు ఉన్నప్పుడు మనం వాటిలో పాల్గొనాల్సి ఉంటుంది. అందుకే మనం ప్రభుత్వం సలహా మేరకు నడుచుకుంటాం" అని తెలిపారు. అరుణ్ ధుమాల్‌తో పాటు దేశంలోని అనేక ప్రముఖులు భారత్-పాకిస్థాన్ మ్యాచ్‌పై తమ స్పందనలు తెలియజేశారు. ఆసియా కప్ చరిత్రను చూస్తే భారత్ అత్యధిక సార్లు టైటిల్‌ను గెలుచుకుంది. ఇప్పటివరకు టీమిండియా మొత్తం 8 టైటిళు గెలుచుకోగా.. శ్రీలంక 6 టైటిళ్లతో రెండో స్థానం ఉంది. పాకిస్థాన్ రెండు టైటిళ్లను గెలుచుకుంది. బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్, యూఏఈ, ఇతర ఆసియా దేశాలు తమ మొదటి ట్రోఫీ కోసం ఎదురుచూస్తున్నాయి. భారత్ 1984, 1988, 1990/91, 1995, 2010, 2016, 2018, 2023లో టైటిళ్లను గెలుచుకుంది. ఆసియా కప్ 2025లో కూడా భారత్ తన టైటిల్‌ను నిలబెట్టుకోవడానికి సిద్ధంగా ఉంది. తొలిసారిగా సూర్యకుమార్ యాదవ్ భారత జట్టుకు ఆసియా కప్‌లో కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నారు. సూర్యకుమార్ యాదవ్‌పై భారీ అంచనాలు ఉన్నాయి.


# హ్యాంప్‌షైర్ క్రికెట్ క్లబ్ నుంచి వాషింగ్టన్ సుందర్ ఆఫర్

ప్రస్తుతం జరుగుతున్న ఆసియా కప్ 2025లో టీమిండియా తమ తొలి మ్యాచ్‌లోనే యూఏఈపై 9 వికెట్ల తేడాతో ఘన విజయాన్ని సాధించి టోర్నమెంట్‌లో అడుగుపెట్టింది. రాబోయే రోజుల్లో పాకిస్థాన్‌తో జరగబోయే కీలక మ్యాచ్‌కు సన్నద్ధమవుతున్న తరుణంలో భారత ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ తీసుకున్న ఓ నిర్ణయం అందరినీ ఆశ్చర్యపరిచింది. జట్టులో రిజర్వ్ ఆటగాడిగా ఉన్న ఆయన.. టోర్నమెంట్ మధ్యలోనే టీమిండియాను వీడి ఇంగ్లాండ్‌కు బయలుదేరారు. వాషింగ్టన్ సుందర్‌ను ఆసియా కప్ 2025 కోసం ప్రధాన జట్టులో కాకుండా రిజర్వ్ స్క్వాడ్‌లో చేర్చారు. దీంతో వాషింగ్టన్ సుందర్ కు ఈ టోర్నమెంట్లో ఆడే అవకాశం దాదాపు లేదనే చెప్పాలి. ఈ నేపథ్యంలో ఇంగ్లాండ్‌లో జరుగుతున్న ప్రతిష్టాత్మక కౌంటీ ఛాంపియన్‌షిప్‌లో ఆడేందుకు హ్యాంప్‌షైర్ క్రికెట్ క్లబ్ నుంచి ఆయనకు ఓ కీలక ఆఫర్ వచ్చింది. తన ఆటను కొనసాగించాలనే ఉద్దేశంతో వాషింగ్టన్ సుందర్ ఈ ఆఫర్‌ను అంగీకరించారు. ఇప్పుడు వాషింగ్టన్ సుందర్ కౌంటీ ఛాంపియన్‌షిప్‌లో హ్యాంప్‌షైర్ తరఫున మిగిలిన రెండు మ్యాచ్‌లలో బరిలోకి దిగనున్నారు. వాషింగ్టన్ సుందర్‌ను తమ జట్టులోకి స్వాగతిస్తూ హ్యాంప్‌షైర్ క్రికెట్ క్లబ్ తమ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ చేసింది. "సుందర్‌ను మా జట్టులోకి చేర్చుకోవడం మాకు చాలా సంతోషంగా ఉంది. స్వాగతం వాషి! భారత ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్, రోజ్ అండ్ క్రౌన్‌పై మా చివరి రెండు మ్యాచ్‌లకు హ్యాంప్‌షైర్ తరఫున ఆడతారు" అని పేర్కొంది. క్లబ్ క్రికెట్ డైరెక్టర్ గైల్స్ వైట్ కూడా సుందర్ రాకపై తన ఆనందాన్ని పంచుకున్నారు. "వాషింగ్టన్‌ను మా జట్టులోకి చేర్చుకోవడం మాకు ఎంతో ఉత్సాహాన్ని ఇచ్చింది. ఇంగ్లాండ్‌పై అతని గత సిరీస్ అద్భుతంగా ఉంది. సోమర్‌సెట్, సర్రే జట్లపై రాబోయే రెండు కీలక మ్యాచ్‌లలో అతను ప్రధాన పాత్ర పోషిస్తాడని మేము నమ్ముతున్నాం" అని ఆయన అన్నారు. వాషింగ్టన్ సుందర్ ఇటీవలి ఇంగ్లాండ్ పర్యటనలో బ్యాటింగ్, బౌలింగ్ రెండింటిలోనూ తన సత్తా చాటారు. 5 టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌లో బ్యాటింగ్‌లో 47 సగటుతో 284 పరుగులు చేశారు. ఇందులో ఓల్డ్ ట్రాఫోర్డ్‌లో సాధించిన అద్భుతమైన సెంచరీ కూడా ఉంది. సుందర్ తన బౌలింగ్‌లో 38.57 సగటుతో 7 వికెట్లు పడగొట్టారు. వాషింగ్టన్ సుందర్ చూపించిన ఈ అద్భుతమైన ఫామ్‌ను చూసే హ్యాంప్‌షైర్ క్లబ్ కౌంటీ సీజన్ చివరి భాగం కోసం అతన్ని ఎంచుకుంది. షింగ్టన్ సుందర్ రిజర్వ్ స్క్వాడ్‌లో ఉండటం వల్ల ఆయన నిష్క్రమణ భారత జట్టు ఆసియా కప్ ప్రదర్శనపై ఎటువంటి ప్రభావం చూపదు. ప్రధాన జట్టులో సుందర్‌కు ఆడే అవకాశం లభించదు కాబట్టి, ఈ నిర్ణయం భారత జట్టుకు పెద్ద సమస్యగా మారదు. ఈ కౌంటీ మ్యాచ్‌ల ద్వారా సుందర్ తన ఫామ్‌ను కొనసాగించే అవకాశం లభిస్తుంది.



# మిరాయ్ వీఎఫ్ఎక్స్ అద్భుతం

## సోషల్ మీడియాలో ప్రశంసలు




తేజ సజ్జా, మంచు మనోజ్ కీలక పాత్రల్లో యువ దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని రూపొందించిన ఫాంటసీ ఫిల్మ్ 'మిరాయ్' భారీ అంచనాల మధ్య ప్రేక్షకుల ముందుకువచ్చింది. దీని వీఎఫ్ఎక్స్‌పై సోషల్ మీడియాలో ప్రశంసలు కురుస్తున్నాయి. వీఎఫ్ఎక్స్ వర్క్ అద్భుతంగా ఉందంటూ నెటిజన్లు చిత్రబృందాన్ని అభినందిస్తున్నారు. తాజాగా దీనిపై నిర్మాత విశ్వప్రసాద్ పోస్ట్ పెట్టారు. దీని విడుదలకు ముందు విశ్వప్రసాద్ పలు ఇంటర్వ్యూల్లో ఈ సినిమా వీఎఫ్ఎక్స్‌పై ధీమా వ్యక్తంచేసిన విషయం తెలిసిందే. తాజాగా సినిమా విడుదలయ్యాక ఆయన ఇదే విషయాన్ని ప్రస్తావించారు. 'మా టీ–మ్‌ను చూస్తుంటే నాకు చాలా గర్వంగా ఉంది. –ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో కూడా నేను వీఎఫ్ఎక్స్ గురించి ప్రత్యేకంగా చెప్పాను (ఃసశ ÷ఎఎ÷ృ). ఎంతో అద్భుతంగా దీన్ని తీర్చిదిద్దారు. ఫ్రేమ్ టూ ఫ్రేమ్ చెక్ చేసినా బ్లర్ లేకుండా స్పష్టంగా కనిపిస్తున్నాయి. నిజంగా అసాధారణమైన పనిని చేశారు' అంటూ టీ–మ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సినిమా విడుదల సందర్భంగా సోషల్ మీడియాలో సందడి నెలకొంది. మూవీ టీ–మ్‌కు ఆల్ ది బెస్ట్ చెబుతూ అభిమానులు పోస్ట్‌లు పెడుతున్నారు. మంచు మనోజ్ కీలక పాత్రలో కనిపించిన ఈ సినిమాకు మంచు విష్ణు ఆల్ ది బెస్ట్ చెప్పారు. మంచి విజయం సాధించాలని కోరుకున్నారు.



# రాజాసాబ్ షూటింగ్ పార్ట్ పూర్తి

## నటి మాళవికా మోహనన్ వెల్లడి

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రస్తుతం ఫుల్ ఫామ్‌లో ఉన్నాడు. వరుసగా భారీ సినిమాలతో బిజీగా మారిపోయిన ఆయన, ఇప్పుడు ఓ వినూత్న కాన్సెప్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. మారుతీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'రాజా సాబ్' సినిమా సంక్రాంతికి థియేటర్లలో సందడి చేయడానికి రెడీ అవుతోంది. ఇప్పటి వరకు యాక్షన్, రొమాన్స్, ఫాంటసీ సినిమాల్లో అలరించిన ప్రభాస్, తన కెరీర్‌లో మొదటి సారి హారర్ అండ్ కామెడీ నేపథ్యంలో రూపొందిన సినిమాలో నటిస్తున్నాడు. ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రంలో మలయాళ బ్యూటీ– మాళవిక మోహనన్ హీరోయిన్‌గా నటిస్తోంది. ప్రభాస్‌తో కలిసి పనిచేయడం తనకు ప్రత్యేక అనుభవంగా మారిందని ఆమె తాజాగా వెల్లడించింది.ప్రభాస్ చాలా శాంతంగా ఉంటారు. ఆయన వయసు నాకంటే ఎక్కువే అయినా, ఆయనను చూస్తే అలానే అనిపించదు. సహజంగా ఉంటారు. 'రాజా సాబ్'లో మా జంట చాలా బాగా వర్కౌట్ అయిందని ఆమె అన్నారు. ఈ కామెంట్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.అయితే పనిలో పనిగా మూవీకి సంబంధించిన అప్‌డేట్ కూడా వచ్చింది. సినిమా కూడా పూర్తయ్యింది. కొన్ని పాటలను చిత్రీకరించాల్సి ఉందని పేర్కొంది ఈ బ్యూటీ–. ప్రస్తుతం మాళవిక చేసిన ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ప్రభాస్ సరసన మాళవికతో పాటు– నిధి అగర్వాల్ మరియు రిద్దీ కుమార్ కూడా కథానాయికలుగా నటిస్తున్నారు. ముగ్గురు హీరోయిన్లతో వస్తున్న ఈ ఫామిలీ ఎంట్టంల్గ÷నర్‌లో ప్రతి పాత్రకూ ప్రత్యేకత ఉందని యూనిట్ చెబుతోంది. ఈ సినిమాకి థమన్ సంగీతం అందిస్తున్నాడు. అక్టోబర్ 23 ప్రభాస్ బర్త్‌డే సందర్భంగా 'రాజా సాబ్' నుంచి ఫస్ట్ సాంగ్ రాబోతున్నట్లు– బలమైన సమాచారం. అయితే ఈ విషయంపై ఇంకా అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# నిర్మాతలకు తడిసి మోపెడు అవుతున్న వ్యానిటీ ఖర్చు

## బాలీవుడ్ డైరెక్టర్ సంజయ్ గుప్తా ఆసక్తికర కామెంట్స్



ఈ ఆధునిక కాలంలో సినిమా నిర్మించడం మాత్రం నిర్మాతలకు ఖర్చుతో కూడుకున్న పని. నిర్మాణ వ్యయం భారీగా పెరిగింది. మారుతున్న టెక్నాలజీకి, ప్రేక్షకుల అభిరుచికి అనుగుణంగా సినిమాలు తెరకెక్కించే నిర్మాతలకు నటీనటులు, ఇతర విషయాల్లో మాత్రం మెయింటైనెన్స్ పెరుగుతూనే ఉంటుంది. నటీనటుల కోసం సాధారణంగా వ్యానిటీ వ్యాన్ల ఖర్చు తడిసి మోపెడు అవుతోంది. అయితే వ్యానిటీ– వ్యాన్ల విషయంలో ప్రత్యేకించి కొందరు స్టార్లు డిమాండ్ చేసే తీరు నిర్మాతలకు తలనొప్పిగా మారుతుందన్నాడు బాలీవుడ్ డైరెక్టర్ సంజయ్ గుప్తా. ఓ పోడ్‌కాస్ట్‌లో సంజయ్ గుప్తా చేసిన కామెంట్స్ ఇప్పుడు ఇండస్ట్రీ సర్కిల్‌లో వైరల్ అవుతున్నాయి. కొందరు స్టార్ యాక్టర్లు సెట్స్‌లోకి ఆరు వ్యానిటీ– వ్యాన్లలో వస్తారు.

వ్యానిటీ– వ్యాన్ల గురించి చెబుతూ.. ఓ స్టార్ అయితే తన వ్యక్తిగత అవసరాల కోసం మొదటి వ్యాన్‌ను వినియోగిస్తారు (అందులో దిగంబరంగా కూర్చుంటాడు). మరో వ్యాన్ మేకప్, హెయిర్ స్టైయిల్ కోసం వాడుతుంటారు. మూడో వ్యాన్‌ను మీటింగ్స్ కోసం.. నాలుగో వ్యాన్‌ను జిమ్ కోసం పెట్టుకుంటారు. ఇక కొందరు స్టార్లు చెఫ్‌లు పెట్టుకుంటారు. అన్ని వ్యాన్ల కోసం పనిచేసే సిబ్బందికి షెల్టర్‌గా ఆరో వ్యానిటీ– వ్యాన్‌ను పెట్టు–కుంటారన్నాడు సంజయ్ గుప్తా. ఇక ఓ స్టార్ కపుల్ అయితే ఏకంగా సెట్స్‌కు 11 వ్యానిటీ– వ్యాన్లలో వస్తారు. వాళ్లిద్దరూ ఇంట్లో కలిసి భోజనం చేయరు. వాళ్లిద్దరూ భార్యభర్తలు అయినప్పటికీ వారికి విడివిడిగా కిచెన్ వ్యాన్స్ ఉండటం ఆశ్చర్యమేస్తుందన్నాడు సంజయ్ గుప్తా. ఇక ప్రొఫెషనలిజం మెయిం–టైన్ చేయడంలో అమితాబ్ బచ్చన్‌పై ప్రశంసలు కురిపించాడు సంజయ్ గుప్తా. యాక్టర్లు ఆరు వ్యానిటీ– వ్యాన్లను డిమాండ్ చేయడంపై రాకేశ్ రోషన్, ఫరా ఖాన్ గతంలో ఫిర్యాదులు కూడా చేశారని గుర్తు చేశాడు. స్టార్ స్టేటస్‌లో మునిగిపోయే కొందరి నటీనటుల తీరు నిర్మాతలను ఎంతలా ఇబ్బందులకు గురి చేస్తుందో తెలిపేలా సంజయ్ గుప్తా చేసిన కామెంట్స్ ఇపుడు నెట్టింట రౌండప్ చేస్తున్నాయి..

# సోషల్ మీడియాకు దూరంగా అనుష్క



చాలా రోజుల విరామం తర్వాత ఇటీవల 'ఘాటి'తో పలకరించారు అనుష్క. కొన్నేళ్లుగా మీడియాకు దూరంగా ఉంటోన్న ఆమె తాజాగా సోషల్ మీడియాకు కూడా దూరంగా ఉండనున్నట్లు– ప్రకటించారు. సోషల్ మీడియాకు కొంతకాలం బ్రేక్ ఇస్తున్నట్లు– తెలుపుతూ పోస్ట్ పెట్టారు. తానే స్వయంగా లెటర్ రాసి దాన్ని పోస్ట్ చేశారు. సోషల్ మీడియాకు దూరంగా ఉండాలనుకుంటున్నా. ఎప్పుడూ స్క్రోలింగ్ చేసే లైఫ్‌కు దూరంగా.. నిజమైన ప్రపంచానికి దగ్గరగా ఉండాలని నిర్ణయించుకున్నా. త్వరలోనే మరిన్ని మంచి కథలతో మరింత ప్రేమతో మీ ముందుకువస్తాను' అని తాను రాసిన లెటర్‌ను పోస్ట్ చేశారు. ఈ లెటర్ వైరల్ కావడంతో అనుష్క (ఆషరీశ) ఈ నిర్ణయం ఎందుకు తీసుకున్నారా అని అభిమానులు చర్చించు కుంటున్నారు. ఇటీవల వచ్చిన 'ఘాటి' ప్రచారంలోనూ స్వీటి పరోక్షంగా పాల్గొన్నారు. రానా, అల్లు అర్జున్‌లతో ఫోన్‌లో మాట్లాడి సినిమా విశేషాలతో పాటు– కొన్ని ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. తాను కొన్ని రోజులుగా ఎక్కడికీ వెళ్లడం లేదని చెప్పారు. ఇంట్లో జరిగే పెళ్లిళ్లకు కూడా హాజరుకావడం లేదన్నారు. త్వరలోనే అందరి ముందుకువస్తానని చెప్పారు. వచ్చే ఏడాది నుంచి వరుస సినిమాలు చేస్తానని అభిమానులకు హామీ ఇచ్చారు. ఇక క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో అనుష్క ప్రధాన పాత్రలో యాక్షన్ –క్రై–మ్ డ్రామాగా 'ఘాటి' రూపొందింది. భారీ అంచనాల మధ్య ప్రేక్షకుల ముందుకువచ్చిన ఆ చిత్రం మిశ్రమ ఫలితాన్ని అందుకుంది



# నేను కావాలని గ్యాప్ తీసుకోలేదు

## : సంయుక్త మీనన్

'భీమ్లానాయక్', 'బింబిసార', 'సార్', 'విరూపాక్ష' వంటి వరుస విజయాలతో టాలీవుడ్‌లో లక్కీ హీరోయిన్‌గా పేరు తెచ్చుకున్న మలయాళీ నటి సంయుక్త మీనన్. కొంతకాలంగా వెండితెరపై కనిపించకపోవడంపై తాజాగా ఆమె స్పష్టత ఇచ్చారు. తాను కావాలని విరామం తీసుకోలేదని, తాను అంగీకరించిన చిత్రాలు పూర్తికావడంలో ఆలస్యం జరగడం వల్లే ఈ గ్యాప్ వచ్చిందని ఆమె సన్నిహిత వర్గాలు అంటున్నాయి. అయితే, ఈ చిన్న విరామాన్ని భర్తీ చేసేలా ఇప్పుడు ఆమె భారీ చిత్రాల లైనప్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్నారు.ఈ ఏడాది డిసెంబర్ నుంచి సంయుక్త మళ్లీ తెలుగు ప్రేక్షకులను పలకరించనున్నారు. బాలకృష్ణ కథానాయకుడిగా రాబోతున్న 'అఖండ 2' చిత్రంతో ఆమె రీ–ఎంట్రీ గ్రాండ్‌గా ఉండబోతోంది. ఈ సినిమా డిసెంబర్‌లో విడుదలయ్యే అవకాశం ఉందని బాలకృష్ణ ఇప్పటికే సంకేతాలు ఇచ్చారు. ఆ తర్వాత సంక్రాంతి బరిలో 'నారీ నారీ నడుమ మురారీ' అనే రొమాంటిక్ చిత్రంతో సందడి చేయనున్నారు. ఇవే కాకుండా, యంగ్ హీరో నిఖిల్ నటిస్తున్న పౌరాణిక చిత్రం 'స్వయంభు', బెల్లంకొండ సాయి శ్రీనివాస్ నటిస్తున్న 'హైందవ' చిత్రాల్లోనూ ఆమె కీలక పాత్రలు పోషిస్తున్నారు. పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో విజయ్ సేతుపతితో ఓ సినిమాలో కూడా ఆమె నటించనున్నట్లు సమాచారం.ఒక్క టాలీవుడ్‌లోనే కాకుండా ఇతర భాషల్లోనూ సంయుక్త తన హవాను కొనసాగించనున్నారు. బాలీవుడ్‌లో 'మహారాజ్ఞి: క్వీన్ ఆఫ్ క్వీన్స్' చిత్రంతో అరంగేట్రం చేస్తున్నారు. అలాగే, మలయాళంలో చాలాకాలంగా నిర్మాణంలో ఉన్న మోహన్‌లాల్–జీతూ జోసెఫ్ కాంబినేషన్‌లోని 'రామ్' చిత్రం కూడా వచ్చే ఏడాదే విడుదల కానుంది. ఇక లోకేశ్ కనగరాజ్ సినిమాటిక్ యూనివర్స్‌లో భాగంగా రాబోతున్న 'బెంజ్' అనే మరో ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులోనూ ఆమె భాగమయ్యారు. ఈ సినిమాలన్నీ 2026 నాటికి విడుదల కానుండటంతో, రాబోయే రోజుల్లో సంయుక్త కెరీర్ మరో స్థాయిలో ఉండనుందని స్పష్టమవుతోంది.